57418

కథా నిలయం
Entered
శ్రీకాకుళం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

మే 9, 2010

కంటి 'పాప'లే కరవైతే...

ఇంటి దీపమేది !

హ్యాపీ బర్త్‌డే

(2010 మే 9 నుంచి 2010 మే 15 వరకు)

డి. మనోజ్ కుమార్
2సం॥, మే-13
నాగజ్యోతి-రాఘవులు
రాజంపేట-కడప

ఎ.స్టాలిన్
2సం॥, మే-2008
రమాదేవి-మాల్యాద్రి
సత్యనారాయణపురం-ఒంగోలు

ఎన్.ఐజక్
మే-9
జయలలిత-నాగేశ్వరరావు
రుద్రాక్షపల్లి-ఖమ్మం

బి. రోహిత్
1సం॥, మే-2009
రాజేశ్వరి-గౌరీనాయుడు
పురిటిపెంట-విజయనగరం

జి. గణేష్
మే-9
రాణి-రెడ్డయ్య
ప్రకాశ్‌నగర్-కడప

పి. కార్తీక్
మే
శశికళ-నాగేశ్వర్
దుర్గానగర్‌కాలనీ-హైదరాబాద్

ఎ.జీవన్‌కుమార్
6సం॥, మే-9
భారతి-ఆనంద్‌కుమార్
యూసఫ్‌గూడ-హైదరాబాద్

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

నీటి భారతం

◆ డబ్బూ బంగారంతో పాటు రెండు బిందెల మంచినీరూ దోచుకుపోయారు!

..... పోలీస్టేషన్లో ఫిర్యాదు

◆ గుక్కెడు మంచినీరు దొరక్క బాటిలు సారా తాగుతున్నాను.

..... ఓ తాగుబోతు సమర్థింపు/ సంజాయిషీ

◆ రావు గారంటే మాటలా... పెళ్లివిందులో నాలుగు గ్లాసుల మంచినీరిచ్చారు.

..... అతిథుల ఆహోఓహో



వేసవిలో ఇలాంటి జోకులూ కార్టూన్లూ పత్రికల్లోకి ఎక్కి పలకరిస్తుంటాయి. చూట్టానికివి అతిశయోక్తిగానో, అతిచిత్రణగానో కనిపించినప్పటికీ- వాస్తవం కూడా ఆ దరిదాపుల్లోనే ఉందనిపిస్తోంది!

రెండుమూడేళ్ల క్రితం దాకా పాలకులను బద్నాం చేయటానికి మన దగ్గర భలే లాజిక్కు ఉండేది. 'ఊరూరా బ్రాందీషాపులున్నాయి కానీ, మంచినీళ్లు లేవు... గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేని ప్రభుత్వమూ ఒక ప్రభుత్వమేనా?' అనేవాళ్లం. ఇక అలాంటి విమర్శలకు ఎంతమాత్రమూ పాలకులు అవకాశం ఇవ్వదల్చుకోలేదు. అందుకనే- ఊరూరా సారా దుకాణాల్లాగానే మంచినీళ్ల షాపులూ పెట్టే 'పథకం' వేశారు. అది పారితే- చుక్క చుక్కనూ లెక్క కట్టాల్సిందే! కొనుక్కున్నవాళ్లకు కొనుక్కున్నంత మంచినీరు! బోలెడు నీళ్లషాపులు వచ్చాక బ్రాందీషాపులకు లింకు పెట్టి తిట్టే అవకాశం మనకుండదు. జనం లాజిక్కులను ఓవర్‌టేక్ చేయడం కూడా ఒక పాలక కళ! (ఎర్రబస్సును పచ్చబస్సుగా మార్చిన వైనాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. ఒక్క 'రంగు' మార్పిడితో ఎన్ని మాటలు మరుగున పడిపోయాయో మననం చేసుకోండి.)

నారు పోసిన వాడు నీరు పోయడా? అన్నది పాపులర్ నానుడి. దానివల్లే హోటళ్లలో తిండి పెట్టినవాడు తాగునీరివ్వడం సర్వ సాధారణమై సాగింది. ఇప్పుడు తీరు మారింది. టిఫిన్ ఇచ్చిన సర్వారాయుడు- 'వాటరు బాటిలు తెమ్మంటారా?' అని అడగడం రివాజైంది. వద్దంటే- ఎలాంటి చెత్త నీరు తాగాల్సి వస్తుందోనని భయం! తెమ్మంటే- టిఫినుకు సరిసమానంగా తాగునీటికి ఖర్చు! తప్పదు... మన భయమే వాడి వ్యాపారం... మన నామోషీయే వాడికి 'సిరి'రామ రక్ష!

పరిస్థితులు ఇలా మారడంవల్లే- మన సామెతలూ మారిపోతున్నాయి. 'డబ్బు మంచినీళ్లలా ఖర్చు పెట్టకురా' అని గతంలో సుద్దులు చెప్పిన పెద్దలు- ఇప్పుడు 'మంచినీళ్లను డబ్బు మాదిరిగా వృథా చేయకురా' అని సరిదిద్ది చెబుతున్నారు. నీళ్లలో ఇంత మహిమ ఉంది కాబట్టే- చాలాచోట్ల నీటి వ్యాపారం మూడు బోరులూ ఆరవై ట్యాంకులుగా వర్ధిల్లుతోంది! పెప్సీలూ, కోలాలూ భూలోతుల్లోంచి చెమ్మనంతా పీల్చేసి, సీసాల్లోకి బదలాయిస్తున్నాయి. ఈ కంపెనీలు నిబంధనలకు నీళ్లొదిలి నీటిలోంచి కోట్లను కుమ్మరించుకుంటుంటే- మన పాలకులు తమకు చేతనయినంత తోడ్పాటునిస్తున్నారు.

ఏటేటా నీటి ఎద్దడి షరా మామూలే అయినప్పటికీ- నివారణకు చర్యల్లేవు. అందుకనే చరిత్రలోని పానిపట్టు యుద్ధాలకు కొనసాగింపుగా రోజూ వందల్లో, వేలల్లో 'పానీ'పట్టు యుద్ధాలు సాగుతున్నాయి. వీధులు రణక్షేత్రాలై రగులుతున్నాయి. జనం కన్నీరు ఊరకనే పోదు. అది హామీలకు నీళ్లొదిలిన నేతల చాపల కిందకే రాక తప్పదు సుమండీ...!

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
న్యాయ సలహాలు	....	7
సీరియల్	...	8
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
రుచి	...	17
కథ	...	18
చల్లచల్లగా	...	21
బాలనేస్తాలు	...	22
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

విస్తృత అధ్యయనంతో విప్లవ భావావేశం

సినిమా కబుర్లు ... 10

బండెనుక బండికట్టి...

వికాసం ... 20

చూసిందల్లా కొనాలనిపిస్తుందా...



బహుకమనీయం

ఈ ఆదివారం అనుబంధం స్నేహలోని మనలోమాట 'బంగారు పథకం' అంశం మహాద్భుతం. ఈ వారం చూద్దామా అంటూ అలుపెరగని, తరగని చరిత్రకు నిదర్శనం ప్రపంచ అద్భుతం ఈఫిల్ టవర్ అందాలను గురించిన వివరాలు, వ్యాసం బహుకమనీయం. మరపురాని అద్భుతం. ఇంత చక్కని చరిత్ర తెలిపినందుకు సదా సాహితీ నమస్సులు. ఈ వారం రుచిలో నోరూరించే వివిధ రకాల వడియాలు వెంటనే తినాలనిపించింది. ముఖ్యంగా బూడిద గుమ్మడికాయ వడియాలు మాకెంతో నచ్చాయి.

టి.వి.ఎస్.సీతారామారావు,
విజయవాడ.

నమ్మలేకపోతున్నాం

ఏప్రిల్ 25 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో చూద్దామా పేజీలో 'ఈఫిల్ టవర్ చరిత్రకు మూగసాక్షి' చదివాం. పారిస్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చే పారిస్‌లోని ఒక ఇనుప కట్టడం అయిన ఈఫిల్ టవర్ లాంటి కట్టడం యూరప్ దేశాలలో లేదంటే నమ్మలేకపోతున్నాం. 300 మీటర్ల ఎత్తులో వుండే ఈఫిల్ టవర్ 1889 నాటికి నిర్మాణం పూర్తి కావడం, రాతితో అయితే బరువుకు కుంగిపోతుందని ఉక్కుతో నిర్మించడం, గొప్ప విషయంగా చెప్పవచ్చు. ప్రయోగాలకు వేదికగా నిలవడం, పైనుండి ఏ వస్తువును పడేసినా అది కేవలం ఐదే సెకన్లలో నేలను తాకడం తదితర విషయాలు చూద్దామా ద్వారా తెలుసుకున్నాం.

కామిడి సతీష్ రెడ్డి,
పరకాల, వరంగల్.

కళ్లకు కట్టిన కవర్

ఈ వారం కవర్ స్టోరీ 'ఎన్నో చోట్ల అవే పాట్లు' వ్యాసం ఎంతో బాగుంది. కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు, ఆటోలు, రిక్షాలు నడిపేవారు నిరుద్యోగులు... దేశాలు, ప్రదేశాలు ఏవైనా పడేపాట్లు అందరికీ ఒకటే. వారి జీవితాల్లోని మరో కోణాన్ని కళ్లకు కట్టినట్లు వర్ణించారు. మేడే సందర్భంగా 110 ఏళ్ల మేడే చరిత్ర, లెనిన్ ప్రత్యేక వ్యాసం, 'ఎర్రజెండా ఎగిరింది' అనే కవిత చాలా బాగున్నాయి. తెలుగు సినిమాల్లో శ్రామిక చైతన్యగీతాలను గురించిన పరిచయం సందర్భానుసారంగా వుంది. చూద్దామాలో ఈఫిల్ టవర్‌కు సంబంధించిన విశేషాలు బాగున్నాయి. కుసుమ కుమారి కథ చివరికోరిక ఎంతో బాగుంది.

అజయ్‌కుమార్, మార్టూరు,
చిలకలూరిపేట.

అలరించిన ఈఫిల్ టవర్

ఏప్రిల్ చివరి సంచికలో ప్రపంచ అద్భుతాల్లో ఒకటైన ఈఫిల్ టవర్ విశేషాలు అలరించాయి. పారిస్ నగరానికి ఈ టవర్ ప్రపంచఖ్యాతినార్జించింది. 300 మీటర్ల ఎత్తులో అప్పట్లో 65 లక్షల ఫ్రాంక్‌లతో నిర్మించిన ఈ టవర్ పర్యాటకులకు ఆనందం కలిగిస్తుంది.

ఆచార్య మాతినారాయణరావు,
గడ్డిఅన్నారం, హైదరాబాద్.

అనేక విషయాలు తెలిశాయి

కవర్ స్టోరీ 'ఎన్నో చోట్ల అవే పాట్లు' అంశం ద్వారా అనేక విషయాలు తెలిశాయి. అన్ని రకాల శ్రామిక వర్గ ప్రజలు ఇబ్బందులు పడుతూనే వున్నారు. ఐటి ఉద్యోగులలో విలాసానికి బదులు విలాపం చోటు చేసుకుంది. 110 సంవత్సరాల మేడే చరిత్ర మరల పునరావృతమవుతుంది. కార్మిక హక్కులను కాలరాస్తున్నాయి. చట్టాలు అటకెక్కాయి. అసంఘటిత రంగం పెరిగింది. ఇందులో మహిళల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఉపాధి జీవన భద్రత లేకుండా పోయింది. 'కవర్ స్టోరీ'తో పాటు '110 ఏళ్ల మేడే చరిత్ర లెనిన్ ప్రత్యేక పాత్ర' ద్వారా అనేక విషయాలు తెలియజేసినందుకు ధన్యవాదాలు.

టి. శ్రీరామ్మూర్తి,
గాజువాక, విశాఖ.

సినిమా కబుర్లు... ఆసక్తిదాయకం

ఏప్రిల్ చివరి ఆదివారం స్నేహ సంచిక అట్టమీది కథ... "ఎన్నో చోట్లు అవే పాట్లు" శ్రమజీవుల సాదక బాధకాలను ప్రస్ఫుటింపజేసింది. బాల నేస్తాలులో 'చేసేద్దాం' అంశం మాకు నచ్చింది. ఈఫిల్ టవర్ విశేషాలన్నీ చూద్దామా ద్వారా తెలుసుకున్నాం. సినిమా కబుర్లు' ఎర్రమందార సంగతులతో ఎంతో ఆసక్తిదాయకంగా వుంది. వింత గ్రంథాలయాల విశేషాలు సత్యగారి శీర్షిక ద్వారా తెలుసుకున్నాం. రుచి, చిట్కా ప్రతివారం ఫాలో అవుతున్నాం. 'కవిత్వమ్'లో మేడే కవిత్వంతో పాటు మాయమౌతున్న మనిషి' సైతం హృద్యంగా వుంది. 'విజ్ఞాన వీచిక' ద్వారా పుట్టక ముందే శిశువులు గర్భంలోనే నేర్చుకుంటారన్న విశేషాలు సైన్స్ గొప్పతనాన్ని చాటుతున్నాయి. 'చివరి కోరిక' కథ బాగుంది. మాస్టర్ చిత్రాలను చిత్రీకరించిన వారందరికీ అభినందనలు. 'మనలోమాట' ఐటీలు ఎగ్గొట్టే బడాబాబులు, వెంకన్న స్వామి ముందు మోకరిల్లి మొక్కు చెల్లించుకోవడం దైవ కార్యమేమోగాని... అనేక చేదు నిజాలు బయటపడ్డుండడం గమనార్హం.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.



వీచిక అవసరం తెలుసుకున్నాం

తెలకపల్లి రవిగారు తెలుగు సినిమాల్లో శ్రామిక చైతన్య గీతిని ఒక చోట రాసి మాకు గుర్తుకొచ్చేట్లు చేశారు. ఆనాటి అభ్యుదయ రచయితలు రాసే పాటలలో శ్రామిక శక్తి విలువ వచ్చేది. కార్మికులు, కర్షకులు, పేదలు ఇది మా సినిమా అని చెప్పుకుని చూసేవారు. ఈ వ్యాసంలో పెద్ద మనుషులు సినిమాలో పిచ్చిశంకరయ్య (రేలంగి) పాట వుంటుందనుకుంటున్నాను. డా॥విజయ్‌గారు గర్భస్థ శిశువు గర్భంలో వుండి నేర్చుకోవడం గురించి చదివి 'విజ్ఞాన వీచిక ' అవసరం తెలుసుకున్నాను. ఇది చదివినపుడు మహాభారతంలోని అభిమన్యుడు, అలాగే ప్రహ్లాదుడు తల్లి గర్భంలో వుండి బయటి విషయాలు తెలుసుకొన్నట్లు మన పురాణాల్లో రాసి ఉంది. అలాగే గర్భంలో వుండి నేర్చుకుని పుట్టిన తర్వాత ఆ విషయాలు గుర్తుపెట్టుకుని వారు గొప్పవారు అవుతారని కూడా పురాణాల్లో ఉంది. రచయిత్రి వై. కుసుమకుమారి గారు రాము చివరికోరిక తీర్చడానికి దారి చూపించి మనకు ఆనందం కలిగిస్తూ రాము మరణంతో మన మనసులో నిట్టూర్పు వేదన కలిగించారు.

ఇలిపిల్ల సూర్యనారాయణ,
విజయవాడ.

★

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

రోజుకు ఒక గంట చాలు... సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

K.V.R. B.Com.,B.L., (Director)



స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ **ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:**

CHENNAI:
044-42121947
హలో: 0-9789099589

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని SMS చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.**1000/-**లకు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.**1000/-**లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

No.76 (TLCD), Habibullah Road, T.Nagar, Chennai - 17.

5117-282

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ ఫ్రీ సి.డి. మరియు మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: [ ][ ][ ][ ][ ][ ]

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ●**KARIMNAGAR** :D.No.2-6-286, C.V.R.N Road, Near:Inspection Bunglow. **Cell:**93924417745 ,90304 55603. ●**SURYAPET**:D.No.2-263/1, Near: Mahatma Gandhi Statue, K.K.Road. **Cell:**9246965030. ●**KHAMMAM**:Beside:KaveriRestaurant,WyraRoad,**Cell:**9440911478. ●**ONGOLE**: UpStairs Of Corporation Bank, GandhiRoad, **Ph:**2281948,**Cell:**9291535101. ●**CHIRALA**: D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**9848835625. ●**RAVULAPALEM**: LICBuildingBackside,**Cell:**9394838630,9912703182.●**TANUKU**:D.No.27-8-11,JeediguntavariStreet,**Cell:**9392210039.●**PALAKOL**:Beside: ChaitanyaHospital,Near:TelephoneExchange.**Ph:**228800, **Cell:**9247463900.●**CHITTOOR**:M.B.R.Complex,D.I.Road,**Ph:**232502.**Cell:**9885281530, 9052180134.●**NANDIKOTKUR**: D.NO.16-59B,College Road,**Cell:**93904 44252,98494 92298. ●**ALLAGADDA**: T.B.Road, Cell:9392559607.●**ADONI**: D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**9391644633, 9885512384.●**KURNOOL: Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ●**DHONE**:Opp: Raja Theatre, Kothapeta, **Cell:**9390495239 ,9948032431 ●**HINDUPUR**:II Floor, Karnataka Bank Upstairs, Opp:Parigi Bus Stand, **Cell:**9849596842,9347221617●**TADIPATRI**: Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**9347353709,9290091456.

కె.వి.ఆర్ ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

స్ఫూర్తి

ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్



విస్తృత అధ్యయనంతో విప్లవ భావావేశం

మామూలు పద్ధతి ప్రకారమే నాకూ "ఓనమః"లు దిద్దబెట్టారు. అక్షరాలు నేర్చుకున్నాను. పదాలు తెలుసుకున్నాను. ఆ తర్వాత ప్రాథమిక పాఠాలు చదివాను. అయితే సనాతన పద్ధతి ప్రకారం రాయడం, చదవడం, లెక్కలు నేర్చుకోవడం మారుగా నన్ను సంస్కృతం చదివేందుకు పంపారు. నా విజ్ఞానాభివృద్ధినీ, నా స్వభావ రూపురేఖలను తీర్చిదిద్దేందుకు నా ఉపాధ్యాయుని పాత్ర, మా అమ్మపాత్ర కన్నా ఏ మాత్రం తీసిపోదు. నా అధ్యాపకుడు నేను పుట్టకముందు మా ఇంట అర్చకుడుగా వుండేవారు, ఆయన గొప్ప సంస్కృత పండితుడు. తన కన్నా విజ్ఞులు పండితులు అయిన వారి నుండి వేదాంత సూత్రాలను అవగాహన చేసుకునేందుకు ఆయన ఎంతో తాపత్రయ పడుతుండేవారు. అంతేగాదు, మా అమ్మకు కుటుంబంలోని ఇతర స్త్రీలకు ఉపయోగకరంగా వుండేందుకు ఆయన ప్రతి మధ్యాహ్నం సంస్కృత వ్యాస భాగవతం చదివి దానికి మలయాళంలో అర్థం చెప్పేవాడు.

ఇలాంటి పరిస్థితులలో తెలివిగల వాడిగా నేను అందరి మన్నన పొందుతుండేవాడిని. నన్ను ఆ ఉపాధ్యాయుని వద్దకు సంస్కృతాభ్యాసానికి పంపారు. సంస్కృతం నేర్పేందుకు మా అధ్యాపకుడు ఎంతో సంతోషంగానూ, గర్వంగానూ పూనుకున్నాడు. నేను 'శ్రీరామోదంతం' అనే పద్యభాగాన్ని, దానిని అర్థం చేసుకునేందుకు అవసరమైన వ్యాకరణాన్ని మొదట నేర్చుకున్నాను. "వృక్షః వృక్షౌ, వృక్షా" అనే పదాలతో ప్రారంభమై "శ్రీరామోదంతం"తో పూర్తి అయ్యే మలయాళీ వ్యాకరణం నేను చదివిన మొదటి పుస్తకం. పద్యాలు చదవడం, కంఠస్థమయ్యే వరకు వల్లె వేయడం, పదాలను విడమరచి చదవడం, శబ్దాల రూప భేదాలను అవగాహన చేసుకోవడం, క్రియా రూపాలను మార్చి పదాలను కూర్చడం, సందర్భానుసారంగా అర్థవివరణ, అనువాదం చేయడం వంటి ప్రక్రియల ద్వారా అర్థం చేసుకోవడం... ఇది నేర్చుకునేందుకు నేను అనుసరించిన పద్ధతి.

ఈ సంస్కృతాభ్యాస వాతావరణంలో రెండు, మూడేళ్లు గడిచింది. ఆ తర్వాతే నాకు ఉపనయనం జరిగింది. ఈ క్రతువు బ్రాహ్మణ బాలుర జీవితపు ఆరు క్రతువులలో అతి ముఖ్యమైనది. ఈ క్రతువు తర్వాత మూడు, ఐదు లేక ఆరు సంవత్సరాల పాటు అత్యంత క్రమశిక్షణతో బ్రహ్మచర్య దీక్ష కొనసాగించాలి. సాధారణంగా ఐదు సంవత్సరాల వయస్సులో అక్షరాభ్యాసం ప్రారంభించేవారు. ఏడవయేట ఉపనయనం చేసేవారు. నాకు మాత్రం ఎనిమిదవ ఏట ఉపనయనం జరిగింది.

ఉపనయనం జరిగిన కొద్ది వారాలకే రుగ్వేద గీతాభ్యాసం ప్రారంభమైంది. మా కుటుంబ సాంప్రదాయాన్ని అనుసరించి రుగ్వేదం చదవడం ప్రారంభమైందన్న మాట. అప్పటికే నా సోదరులు ఇద్దరూ రుగ్వేదం పఠిస్తున్నారు.

నా సంస్కృతాచార్యుడే నా సోదరుల రుగ్వేద పఠనానికి అధ్యాపకుడు. నేను వారితో కలిసి రుగ్వేద గీతాగానం ప్రారంభించాను. ఈ విధంగా ఒకే ఉపాధ్యాయుని దగ్గర కొంత సమయం సంస్కృతం నేర్చుకోవడం, మరికొంత కాలం వేదం నేర్చుకోవడం ప్రారంభమయ్యాయి.

నేను "రుగ్వేదం నేర్చుకోవడం" అనే పదాన్ని ఉపయోగించాను. కాని ఆ నేర్చుకోవడం విచిత్రంగా వుండేది. రుగ్వేదాధ్యయనం పూర్తి చేసిన వారికి దానిలో వుండే అంశాలు తెలియవు. వేదాలని నేర్చుకునే విద్యార్థి వాటిని కంఠస్థం చేయాలి. అంతేతప్ప అర్థం తెలుసుకోవలసిన అవసరం గానీ, తెలుసుకోమనే వత్తిడి గానీ లేదు. పుస్తకం చూడకుండానే మొదటినుండి చివరి వరకు ప్రతిగీతాన్ని ఒప్పచెప్పగలరు. కానీ ఒప్పజెప్పినదానికి అర్థమేమిటో కొద్దిగైనా వారికి తెలియదు. ఇదే వేదగాయకుల స్థితి. కానీ వారికి సంఘంలోగల గుర్తింపు చాలా గొప్పది.

ఈ విధంగా ఈ నేర్పు, తీర్పు కేవలం రుగ్వేదం కంఠతా పట్టేందుకు మాత్రమే ఉపయోగించేది. వేద విద్యార్థులు ప్రతి శ్లోకాన్ని, అందులోని ప్రతిపదాన్ని ఎలా ఉచ్చరించాలో తెలుసుకోవాలి. అంతేగాదు వారు ఆ శ్లోకాలను పైనుండి కిందికి, కిందనుండి పైకి ఆలపించడం తెలుసుకోవాలి. రుగ్వేద శ్లోకాలను చదవడంలోని సారమిదే.

స్కూలు చరిత్ర పుస్తకాలలో చదివిన విప్లవాలు, ముఖ్యంగా ఇంగ్లండులో జరిగిన ప్రొటస్టంట్ విప్లవం, ఫ్రెంచ్ విప్లవం నన్ను ఉద్విగ్నుణ్ణి చేశాయి. సంపూర్ణ పరివర్తనే విప్లవభావం అయితే, భారత సాంఘిక వ్యవస్థలో అలాంటి విప్లవం అత్యవసరమనే విశ్వాసం నాలో తలెత్తింది. ఈ ఆలోచనా ధోరణి నంబూద్రీల సాంఘిక జీవనంలో ప్రతిబింబించాలని భావించసాగాను. 'ఫ్రెంచి విప్లవం-నంబూద్రీకులం' అనే శీర్షికతో ఒక వ్యాసాన్ని ఆ ధోరణిలో రాశాను. 1927లో "యోగక్షేమం" పత్రికలో అది ప్రచురించారు.

నేను కాలేజీలో కేవలం మార్కులు తెచ్చుకునేందుకు ఉపయోగించే చదువు మాత్రమే నేర్చుకోలేదు. ఆ చదువు నా లోకజ్ఞానాన్ని పెంపొందించేందుకు సహితం తోడ్పడింది. ఇంగ్లీషు భాషలో నిష్ణాతులైన అధ్యాపకుల ఉపన్యాసాలు, ఇంగ్లీషు కవిత, సాహిత్యాల ఆనందాన్ని అనుభవించే విధంగా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వగల వారి శక్తి, అనేక అంశాలపై విభిన్న పుస్తకాలు ఉండే గ్రంథాలయం, చదివేందుకు,

ఎడతెగని ఈ చదివే అవాటువల్ల సంఘ సంస్కరణ, రాజకీయ కార్యక్రమాలు సాధారణ సాహిత్యం వంటి వాటిపట్ల నా ఆసక్తి పెరిగింది. స్పష్టంగా కాకపోయినా పాత్రికేయుడను, ప్రజాసేవకుడను కావాలనే జీవిత ధ్యేయం నాలో వెల్లూనడం ప్రారంభమైంది. ఇందుకు నాకు తగిన సలహాలిచ్చి, తోడ్పడగలిగిన వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోనారంభించాను.

వంటబట్టించుకునేందుకు అనువైన వాతావరణం- ఇవన్నీ కలిసి పరీక్షలు పాస్ అయ్యేందుకు అవసరమైన జ్ఞానాన్ని మించి విస్తృతమైన విజ్ఞానయుత ప్రపంచానికి నన్ను తీసుకెళ్లాయి. నాకు అత్యంత ప్రీతిపాత్రమైన రాజకీయ, సాంఘిక సమస్యలపై అనేక పుస్తకాలు చదివాను. బెర్నార్డ్‌షా, హెచ్.జి. వేల్స్ రచనలేగాక సోషలిజంపై నేను చదివిన మొదటి పుస్తకం మేక్ డోనాల్డ్ రాసిందే. అవి కాథలిక్ చర్చి నిర్వహించే కాలేజీ లైబ్రరీలో ఉన్నాయి! ఆ విషయం ఒక్కసారి ఊహించి చూడండి!

ఒక్క గ్రంథాలయం నుండేకాక, అనేక ఇతర వనరుల నుండి పుస్తకాలు తెచ్చేవాణ్ణి, మంచి పుస్తకాలని నేను భావించిన వాటిని కొనేవాణ్ణి. షోరనూర్ రైల్వేస్టేషన్ గుండా ప్రయాణం చేసినప్పుడల్లా రైల్వే పుస్తకశాలలో రెండు, మూడు పుస్తకాలు కొనడం అలవాటైంది. ఇందువల్ల చరిత్రకు సంబంధించి భారతదేశ, ఇతర దేశాల రాజ్యాంగాల వంటి అనేక రకాల విషయాలపై తగినన్ని గ్రంథాలను సేకరించగలిగాను. సోవియట్ రష్యా రాజ్యాంగం, ఆర్థిక జీవితాల గురించి సాధారణ విషయాలను వివరించే పుస్తకం ఇలా సేకరించిన వాటిలో ప్రత్యేకించి పేర్కొనదగినవి. చాలాకాలం తర్వాతనే ఆ పుస్తకంలో అనేక తప్పులు, చాలా లోపాలు ఉన్నాయని తెలిసింది. అయినా సోవియట్ వ్యవస్థను గురించి వాస్తవాలు మొదటిసారిగా నాకు తెలియపరిచింది ఆ పుస్తకమే. ఈ రోజుల్లోనే నిరీశ్వర వాదంపైన, హేతువాదంపైన కొన్ని పుస్తకాలను కూడా చదివాను. ఎం.సి. జోసెఫ్ మొదలైనవారు ప్రకటించిన "యుక్తివాది" (హేతువాదం)లాంటి పత్రికలు చదివేవాణ్ణి. ఆ ఆలోచనా తీరు గురించి అప్పటికి గల పరిమిత జ్ఞానం పెంచుకునేందుకు అవి తోడ్పడ్డాయి.

విస్తారంగా సాగిన ఆ అధ్యయనం ఫలితంగా దేశంలోనూ, మొత్తంగా ఇతర దేశాలలోనూ సాగే విప్లవోద్యమాల గురించి లోతులు తెలియవచ్చాయి. అయితే కాంగ్రెస్‌లోని అతివాదులైన నెహ్రూ-బోస్‌ల ఆలోచనలతో నాకు సాన్నిహిత్యం ఏర్పడింది. భగత్‌సింగ్ లాంటివారిపట్ల నాకు గౌరవం ఉన్నమాట వాస్తవమే. కానీ వారు ఎందుకు పోట్లాడుతున్నారు. వారి మౌలిక ఆలోచనా ధోరణి ఏమిటి? అనే విషయాలు అవగాహన చేసుకుని అంచనా కట్టలేకపోయాను.

అంతర్జాతీయ పరిణామాల విషయం చూస్తే, విప్లవకర ఆలోచనా ధోరణులలో ఉన్నత శిఖరాలను అందుకున్న శాస్త్రీయ మార్క్సిజం గురించి సూచన ప్రాయమైన అభిప్రాయం కూడా నాకు ఆనాడు లేదు. ఆ రోజుల్లో మార్క్స్, లెనిన్‌ల రచనలు గ్రంథాలయాలలో గానీ, పుస్తకాల షాపుల్లోగానీ దొరికేవి కాదు. మార్క్సిస్టు భౌతికవాదానికి, హేతువాదానికి గల తేడాను తెలుసుకునేందుకు సహాయపడేవేవీ లేవు. సోవియట్ గురించి తెలిసింది కూడా నెహ్రూ వ్యాససంపుటి, ఇదివరకే పేర్కొన్న పుస్తకాల వల్ల తెలిసింది మాత్రమే. కొన్ని వార్తాపత్రికలలో అప్పుడప్పుడు పడే వ్యాసాలు అస్పష్టమైన అభిప్రాయాన్ని కలిగించాయి. సోవియట్ విప్లవాన్ని మించి ఐర్లాండ్, ఆఫ్ఘనిస్తాన్, ఈజిప్టులలో జరిగే పోరాటాల గురించి ఎక్కువ తెలుసు.

పూర్తి అవగాహనతో కాకున్నా ఈ సమయంలోనూ, తర్వాత జైలు జీవిత కాలంలోనూ విప్లవోద్యమాల గురించి తెలుసుకున్న విషయాలే నాలో విప్లవ భావావేశానికి పునాదులు వేశాయి. చదవాలనే కాంక్ష, విజ్ఞానతృష్ణ, ప్రజాహిత కార్యక్రమాల ఫలితంగా క్లాసులు జరిగేవేళ తప్ప కాలేజీ జీవితంతో సంబంధం లేకుండా పోయింది. ఆటల్లో పాల్గొనే సమయం లేదు. సహవిద్యార్థులతో గానీ, స్నేహితులతో గానీ సాన్నిహిత్యం పెంచుకునే తీరిక ఉండేది కాదు.

ఆ రోజుల్లో నేను హెచ్చుగా ఇంగ్లీషులో చరిత్ర, అర్థశాస్త్రం, రాజకీయశాస్త్రంపై గల అనేక పుస్తకాలను చదివాను. కొన్ని నవలలను కూడా చదివాను. నాకు కొద్దిగా హిందీ తెలిసినందువల్ల కొన్ని హిందీ నవలలను, నాటకాలను కూడా చదివాను. నా గృహనిర్బంధం కాలంలో కొద్దిగా తమిళం, ఉర్దూ కూడా నేర్చుకున్నాను. వార్తాపత్రికలను, ఇతర మ్యాగజైన్లను చదవగలిగినంత పరిజ్ఞానాన్ని తమిళంలో సంపాదించగలిగాను. ఉర్దూ మాత్రం కూడబలుకుతూ చదవడం మాత్రమే నేర్చుకోగలిగాను.

జైలులో ఉన్నప్పుడు కొన్ని ఇతర భాషలను నేను నేర్చుకోవడంతో పాటు కొంతమందికి సంస్కృతం నేర్చుకునేందుకు, "విద్యార్థులు"గా ఉండడానికి సిద్ధపడినవారిలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం, దేశభక్త కొండా వెంకటప్పయ్య గార్లున్నారు. ఉర్దూను నేర్పడంలో డాక్టర్ పట్టాభి నాకు గురువుగా ఉండేవారు.

"యోగక్షేమం, ఉన్ని నంబూద్రి, కైరాలి, సాహితి" ఆ పత్రికలు తమకు సంబంధించిన ఆయా రంగాల్లో వ్యాసాలు ప్రచురించేవి. ఆయా రంగాల్లో ఒకానొక ప్రత్యేక సమస్యపై అనుకూలురు, వ్యతిరేకులు తమ తమ అభిప్రాయాలను బలపరుచుకుంటూ వ్యాసాలు రాసేవారు. వీటిని చదివి స్వంత నిర్ణయాలకు వచ్చేవాడిని. తప్పొప్పులను పరిశీలించేవాడిని. ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారితో చర్చించేవాడిని. చేతికందిన పత్రికలనేకాక, అందుబాటైన పుస్తకాలను కూడా చదవడం అలవాటైంది. ఆ రోజుల్లోనే సంస్కృత నాటకాల అనువాదాలు, చాంతూమీనన్, సి.సి.రామన్‌పిళ్లై, తారావత్ అమ్మలు అమ్మ, కేరళ వర్మ, కోయిల్ తంపురాన్ వంటి వారి నవలలు

అంతర్జాతీయ పరిణామాల విషయం చూస్తే, విప్లవకర ఆలోచనా ధోరణులలో ఉన్నత శిఖరాలను అందుకున్న శాస్త్రీయ మార్క్సిజం గురించి సూచన ప్రాయమైన అభిప్రాయం కూడా నాకు ఆనాడు లేదు. ఆ రోజుల్లో మార్క్స్, లెనిన్‌ల రచనలు గ్రంథాలయాలలో గానీ, పుస్తకాల షాపుల్లోగానీ దొరికేవి కాదు. మార్క్సిస్టు భౌతికవాదానికి, హేతువాదానికి గల తేడాను తెలుసుకునేందుకు సహాయపడేవేవీ లేవు. సోవియట్ గురించి తెలిసింది

చదివాను.

మలయాళ సాహిత్య సంప్రదాయాలను వివరించే పుస్తకాలను రాజరాజవర్మ, కోయిల్ తంపురాన్, రామకృష్ణ పిళ్లై మొదలైనవారు పత్రికా వ్యాసంగంపై రాసిన పుస్తకాలు, స్వామి వివేకానంద రచనల మలయాళీ అనువాదాలను చదివాను. వీటన్నింటికీ దోహదపడే నూతన వాతావరణం ఏర్పడడం ప్రారంభమైంది. గతంలో లాగా మాతోనే వుండేందుకు మా అధ్యాపకునికి వీలుకాని స్థితి వచ్చింది. మూడు, నాలుగు మైళ్ల దూరంలో వుండే మరొక కుటుంబంలోని వారికి చదువుచెప్పే బాధ్యత తీసుకున్నారు ఆయన. ఇందువల్ల మరికొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆయన ఎక్కువగా మాతో గడపలేకపోయారు. ఎక్కడికి వెళ్లినా రెండు, మూడు వారాల తర్వాతనే తిరిగి రాగలిగేవారు. అలా ఆయన లేనందున అందుబాటులోకి వచ్చిన కాలాన్నంతా చదివేందుకు ఉపయోగించేవాడిని.

ఎడతెగని ఈ చదివే అవాటువల్ల సంఘ సంస్కరణ, రాజకీయ కార్యక్రమాలు సాధారణ సాహిత్యం వంటి వాటిపట్ల నా ఆసక్తి పెరిగింది. స్పష్టంగా కాకపోయినా పాత్రికేయుడను, ప్రజాసేవకుడను కావాలనే జీవిత ధ్యేయం నాలో వేళ్లూనడం ప్రారంభమైంది. ఇందుకు నాకు తగిన సలహాలిచ్చి, తోడ్పడగలిగిన వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోనారంభించాను.

★

కవిత్వమ్

సూర్యుని నీడ!



మురికి వాడల్లో
పూల మొక్కలు
రాజకీయం
పరిమళించింది.

శిశిర కన్య
అజంతా శిల్పం
ప్రకృతికి
వస్త్రాపహరణం

మావిచిగురు
ముఖ్య అతిథే
వసంతం వేదికపై
కోకిలమ్మ కచేరీ

నేల చెలమలో
పన్నీరు
హృదయ చెలమలో
కన్నీరు

కంచె కాలాన్ని
మేసినా
'కలం' కలకాలం
నిలిచి వుంటుంది

గతాన్ని గబగబా
తవ్వేస్తోంది
ప్రాక్లైన్ రూపంలో
డైరీ!

ఆశ్వీయుజంలో
అనుకోని అతిథి
అక్టోబర్ చివర
అకాల వర్షం

తూర్పునుండి పడమటికి
వెలుగు జాడలు
పడమటి నుండి తూర్పుకి
చెట్ల నీడలు

బాల్యం బడిలో
బెత్తం దెబ్బలు
బతుకు బడిలో
నిత్యం దెబ్బలు

తిమిరంలో
సూర్యుని నీడ!
సమరంలో
న్యాయం జాడ?

'ఆగ్రహం'నకు
అర్థం దొరకలేదు
బతుకు బడిలో
బాల్యం నిఘంటువు

గతం భూతాన్ని
తనలో దాచుకుంది
డైరీ
అద్భుత దీపం

కాగితం శిలపై
కలం ఉలి!
రచయిత శిల్పి
పుస్తకం శిల్పం

కష్టజీవిలో
కవి పరకాయ ప్రవేశం!
కన్నీరుగా
కవిత్వం!

ప్రజలే పాలకులైతే
ప్రజాస్వామ్యం
పదవే ప్రాణమైతే
పదవీస్వామ్యం

- సోమిశెట్టి వేణుగోపాల్

ష్... ష్.... ష్.....

ష్.... ష్... ష్...
శబ్దం చేయకండి
చెవులు చిల్లులు
పడుతూ నిజాలు
వినబడడం లేదు!

కనులు గోడకి
వేలాడ దీసి
మాటలని మట్టిలో
కప్పిపెట్టాను!

ఏమిటి ఈ విచిత్రం
నా శరీరం భూమిలో
కూరుకుపోతున్నది!
చిత్రం! నాకాళ్లు
ఇప్పుడు ఆకాశం
వంకా ఎగిరిపోతున్నాయి!

నా మనసు కనపడడం లేదు
ఎక్కడో అగాధ లోకంలో
తప్పిపోయింది!

రెప్పల పాటు స్వప్నం
మెలకువతో జారుకుంది
ఇప్పుడు మిగిలింది కేవలం
రెండు కన్నీటి చుక్కలు మాత్రమే!

నగరం సవతి తల్లి
కన్న తల్లిలా గుండెకు
అదుముకోదు సరికదా
నా వేషభాషలను చూసి
చీదరించుకుంటుంది!

ఆకాశం తలకిందులైంది
భూమి వెక్కి వెక్కి
ఏడుస్తున్నది!

నేను చదివిన మహా గ్రంథాలు
బ్రతకడానికి ఏమాత్రం
చిట్కాలు చెప్పలేదు!

మనిషి బ్రతుకు వందేళ్లు
జీవించడానికి సరిపోదా
ఒక క్షణం!

మానవ సంబంధాలన్నీ
ఆర్థిక సంబంధాలు అయినప్పుడు
కేవలం పచ్చని కాగితానికి ఉన్న
విలువ మనిషికి లేకుండా పోయింది!

- ఇ.వెంకటేష్

న్యాయం చెప్తారని...

నేను ఓ అభాగ్యురాలిని. నా పరిస్థితి ఎవరికీ చెప్పుకోలేకపోతున్నాను. నాకు పెళ్లయి 9 నెలలు అవుతుంది. నా భర్త సంసారానికి పనికిరాడు. ఆ విషయం తెలిసి నేనింతవరకు నా తల్లిదండ్రులకు కూడా చెప్పుకోలేదు. కానీ నేను మా విషయం బయటపెడతానేమోనని నన్ను విపరీతంగా వేధిస్తున్నాడు. తట్టుకోలేక నేను పుట్టింటికొచ్చాను. ఇప్పుడు మా అత్తగారింటివాళ్లు మా పుట్టింటి బంధువులందరి దగ్గరా నేను కాపురానికి పనికిరానని ప్రచారం చేస్తున్నారు. కలిసి ఉన్నప్పుడు డాక్టర్లను సంప్రదిద్దామంటే ఒప్పుకోలేదు. ఏం చేయాలో తెలియడం లేదు. న్యాయం చేస్తారని మీకు తెలియజేస్తున్నాను.

- ఓ అభాగ్యురాలు.

జి ఎల్ నరసింహారావు, అడ్వకేట్,
3-4-778 మండి 780/1,
బి-002, ప్రసాద్ ఎన్‌క్లేవ్,
బర్కత్‌పురా రోడ్, హైదరాబాద్.

నిజం నిప్పులాంటిదంటారు. అది ఏ రోజుకైనా బయట పడుతుంది. నిజంగా మీలో ఏ లోపం లేకుంటే మీరు నిర్భయంగా మీ వాళ్లకు విషయం చెప్పండి. నపుంసకుడితో ఎలా కాపురం చేస్తారని మీరే నిలదీయండి. మీరు నిజం చెబుతారనే భయంతోనే అలా ప్రవర్తించి ఉంటాడు మీ భర్త. అయినా నిజం చెప్పకపోతే మీ బతుకు ఎడారి అవుతుంది. వీలయితే ఇద్దరి పెద్దల సమక్షంలో డాక్టర్లను సంప్రదించండి. లేదా కోర్టులో విడాకులు పొందడం తప్ప గత్యంతరం లేదు. దాచిపెడితే నష్టపోయేది మీరే.

నేనేం చేయాలి?

నా భర్తకు నేను రెండో భార్యను. మొదటి భార్య ఉండగానే నన్ను ప్రేమిస్తున్నానని వెంటబడి పెళ్లి చేసుకున్నాడు. తర్వాత మొదటి భార్యతో అంగీకార పత్రం 10 రూపాయల బాండ్‌పేపర్ మీద రాయించుకొచ్చాడు. ఇప్పుడు నన్ను బాగా వేధించడం, అనుమానించడం మొదలుపెట్టాడు. దాంతో నేను వేగలేక 498ఎ కేసు పెట్టాను. నన్ను వదలమన్నా వదలట్లేదు. తన మొదటి భార్యతో ఇప్పుడు బహుభార్యత్వం కేసు పెట్టిస్తానని తనకు ఎలాగైనా జైలు తప్పదని, నన్ను జైల్లో పెట్టిస్తానంటున్నాడు. ఇప్పుడు నేనేం చేయాలి.

ఓ సోదరి.

పెళ్లి అయిన వ్యక్తని తెలిసి పెళ్లి చేసుకోవడం పెద్ద తప్పు. చట్టరీత్యా మీ పెళ్లి చెల్లదు. మీకు వదలాలని ఉంటే విడాకులు తీసుకోవడం మంచిది. మొదటి భార్య బహుభార్యత్వం కేసు పెట్టనట్లయితే శిక్షార్హులే. మీ భర్తగానీ 498ఎ రాజీ కోసం భార్యతో కేసు పెట్టించవచ్చు. కాబట్టి మీకిష్టం లేకపోతే విడాకులే ప్రత్యామ్నాయం. ★

టెలిఫోన్‌బూత్ కాదు! లైబ్రరీ!!



మొబైల్ ఫోన్ల రాకతో టెలిఫోన్ బూత్‌ల వాడకం తగ్గిపోయింది. అవి ఎక్కడ చూసినా ఖాళీగా కనపడుతున్నాయి. ఇంగ్లండులోని వెబ్‌స్టరీ సబ్ మెన్‌డీప్ అనే చిన్న పట్టణవాసులకు ఓ ఉపాయం తట్టింది. 'వీటినిలా వృధాగా వుంచడమెందుకు? ఎలాగోలా ఉపయోగిస్తే బావుంటుందికదా' అనుకున్నారు. అలా ఖాళీగా పడున్న ఒక టెలిఫోన్ బూత్‌ను మినీ లైబ్రరీగా మార్చారు. అది 24 గంటలూ తెరిచే ఉంటుంది. అక్కడ పుస్తకాలు తీసుకుని చదువుతున్నవారు రీడింగ్ లిస్టులో తమ పేరు, పుస్తకం పేరు రాస్తారు. పుస్తకాలు, సీడీలు, డీవీడీలు మొత్తం 150 దాకా అందులో దొరకుతాయి. దాంతో టెలిఫోన్ బూత్‌లుగా ఉన్నప్పటి కంటే ఇప్పుడే దాని వాడకం పెరిగిందట. కావాలంటే మీరే చూడండి పుస్తకాల కోసం ఎలా బారులు తీరి వున్నారో? ఈ విధంగా చేయడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం (విజ్ఞానం) పొందుతున్నారు. ఈ ఒక్క ఫోన్ బూత్‌నే కాదు ఇంకా 350 బూత్‌లను కూడా వారు ఉపయోగించుకుంటున్నారు. అయితే వాటిని గ్రంథాలయాలుగా కాదు! పబ్లిక్ బాత్‌రూముల్లా వాడుకుంటున్నారు!!



★

సీరియల్

వియత్నాం గెరిల్లా

జరిగిన కథ :

పోరాట సమయంలో నావలో హావ్‌కు పార్టీ సభ్యత్వం ఇస్తారు. ఆ సమయంలో గతంలో తను అనుభవించిన అవమానాలను, కష్టాలను కడిగేసినట్టనిపిస్తుంది. నవ సమాజ నిర్మాణానికి మార్గం చూపించి, బానిసత్వ నిర్మూలన కోసం ఎర్రజెండా ఒక సందేశం ఇచ్చినట్టు ఆమె భావిస్తుంది. పార్టీ సమావేశం పూర్తయ్యే సమయానికి శత్రువులు వెళ్లిపోతున్నారని తెలుస్తుంది. హీపమీ దళం జరిపిన కాల్పుల్లో 20 మంది చనిపోయారు. పిల్లల్ని చూడలేకపోతున్నందుకు హావ్ చాలా బాధపడుతుంది. పిల్లల సమాచారం కోసం టువాట్ అత్తయ్యను శత్రువులు పట్టుకుంటారు. ఆమె ఏమీ చెప్పకపోవడంతో వారు ఆమెను చంపేస్తారు. హావ్ చాలా బాధపడుతుంది. దీంతో హావ్ పిల్లల బాధ్యతను లువా అనే ఆమె తీసుకుంటుంది. పిల్లల విషయంలో డువాంగ్ హావ్‌కు సహాయం చేస్తుంది. టువాట్ అత్తయ్య ఇక లేదని పిల్లలకు చెప్పింది హావ్. హావ్ తన గతాన్ని రచయితతో చెప్తుంటే ఆయన ఆమెను చూస్తూ ఆలోచనలో పడతాడు. ఆ తర్వాత...

16వ భాగం

మూలం: బుయ్‌డక్ ఆయ్

తెలుగు: కొల్లి సత్యనారాయణ

"ఆ! ఏమీలేదు" అన్నాను వెంటనే.

నా ఆలోచనలు ఆమె అర్థం చేసుకుందని భావించాను. తన పట్ల సానుభూతిగా వున్నట్లు కూడా ఆమె అర్థం చేసుకుంది. నాలో ఆందోళన ఎక్కువైంది. ఇతరులు బాధపడుతుంటే చూసినప్పుడు నేను బాధపడతాను. ఇతరులకు నిజంగా సహాయం చేయలేకపోతే, ఏ విధమైన సానుభూతి చూపలేకపోతే వారి విచారాన్ని ఎక్కువ చేస్తుంది.

తన పట్ల సానుభూతి చూపమని హావ్ ఎలాంటి కోర్కెనూ వెలిబుచ్చలేదు. "కథ చెప్పనా" అని అడిగింది. సరేనన్నట్లు తలూపాను. ఆ సమయంలో వెనుక నుండి ఎవరో వస్తున్న చప్పుడు వినపడింది. వెనుదిరిగి చూస్తే నర్సు.

"ఇప్పటికే చాలా ఆలస్యమైంది. గదుల్లోకి వెళ్లి విశ్రాంతి తీసుకోండి" అంది నర్సు.

"టైం ఎంతైంది?" అడిగాను నేను.

"ఎనిమిది... ఇప్పటికే ఆలస్యం...."

"రోగులకా నువ్వు చెప్పేది?"

అవునన్నట్లుగా గట్టిగా తలూపి, రెండడుగులు నా వైపు వేసి, "దయచేసి హావ్‌ను కథ చెప్పమని అడగవద్దు. అది రాసుకుంటూ నీ కాలమంతా గడుపుతున్నావ్. టైమ్‌టేబుల్ అతిక్రమిస్తున్నావ్" అన్నది కొంచెం తీవ్రంగానే.

"అవును. నాకు తెలుసు"

"నువ్వు ఇక్కడి నుండి వెళ్లేటప్పుడు ఆత్మవిమర్శ చేసుకో"

"సరే!"

తన నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుని నవ్వసాగింది. హావ్ చెయ్యి పట్టుకుని ఇద్దరూ వెళ్లిపోయారు. కొంతదూరం వెళ్లిన తర్వాత వెనుతిరిగి, ఏం రాశావు? చదవచ్చా?" అని అడిగింది.

"దయచేసి వద్దు" అన్నాను నవ్వుతూ.

వాళ్లు కూడా నవ్వుకుని వెళ్లిపోయారు. అక్కడే బెంచీమీద కూర్చున్నాను. నెలరోజుల్లో ఆస్పత్రిలోని ప్రతి ఒక్కరూ పరిచయమయ్యారు. వాళ్లకు బాధ కలుగుతుందన్న భయం లేకుండా హాస్యమాడగలను. ఆ నర్సు పేరు హీన్. నా జన్మస్థలంలో వున్న ఒకామె పేరుతో ఈ పేరు జోడిస్తే హీన్‌హువ అయింది.

ఈ మాటకు అర్థం సౌజన్యం, ఉదారత. హావ్‌ను తన సోదరిగా భావిస్తానని హీన్ ఒకసారి చెప్పింది. హాస్యంగా నన్ను కూడా చిన్న తమ్ముడిగా తీసుకోమని నేను చెప్పాను. ప్రశ్నార్థకంగా నా వంక చూసింది. ముఖం ఎర్రబారింది. హావ్ నేనూ నవ్వుకున్నాం. ఆమె అక్కడినుండి పారిపోయింది. నక్క తోకలాగా వున్న ఆమె జడ నవ్వు తెప్పించేటట్లుగా వెనుక భాగంలో వేలాడుతోంది. అది కేవలం హాస్యం మాత్రమే. దీని వెనుక వేరే ఉద్దేశం లేదు.

ఇంతకుముందు మాదిరిగా హావ్ తన కథను చెప్పడానికి సంకోచించలేదు. తన ఆరోగ్యం బాగవడానికి విశ్రాంతి తీసుకోమని అనేకసార్లు చెప్పాను. అందువల్ల నేను రాసుకున్న నోట్సు చూసుకోడానికి వీలయ్యేది. అయితే ఆమె మాత్రం తన కథ చెప్పడానికి ఆతృతపడేది. తన కష్టసుఖాల్ని నాకు చెప్పాలని, తన పూర్తి కథను వినిపించాలని ఆమె కోరిక. తప్పనిసరైంది. ఆమె చెప్పేది నేను రాసుకునేవాడిని.

ఆ రాత్రి పిల్లలతో లువా ఇంటికి చేరాం. అప్పటికే చాలా ఆలస్యమైంది. కానీ జంగ్ మా కోసం వేచి వున్నాడు. నా భుజం మీద పడుకుని బాబు నిద్రపోయాడు. పాపకు కూడా నిద్ర వచ్చింది. పక్కేసి పిల్లల్ని పడుకోబెట్టింది. మూడు గంటలకు తప్పకుండా నిద్ర లేపుతానని, పోయి పడుకోమని నన్ను బలవంతపెట్టింది. ఆమె రాట్నం వడుకుతూ వుంది. అలసిపోయి వున్నందువల్ల పడుకోగానే నిద్ర పట్టింది. ఆ రాత్రి చలి గాలి ఎక్కువగా వుంది. ఎవరో నిద్రలో దుప్పటి కప్పినట్టు ఫీలయ్యాను. కోడికూసే వేళకు లువా నన్ను నిద్రలేపింది. "రాత్రి దుప్పటి కప్పావా?" అని అడిగాను.

లేదన్నట్లు తలూపి ఆమె నవ్వింది. విషయం అర్థమయ్యింది. జంగ్ వంక చూశాను. నాకు కోపం వచ్చింది.

"జబ్బు చేస్తుందని నేనే కప్పాను" అన్నాడు జంగ్ మామూలు ధోరణిలో.

నీళ్లతొట్టి దగ్గర చెంబు నా చేతికిచ్చి

"తెల్లవారిపోతోంది. త్వరగా కడుక్కో. బయలుదేరాలి. త్వరగా" అన్నాడు జంగ్.

నేను ముఖం కడుక్కుని, మళ్లీ చెంబునిండా నీళ్ల ముంచి జంగ్‌కు యిచ్చి ఇంట్లోకి పరుగెత్తాను. పిల్లల్ని విడిచి వెళ్లే సమయం వచ్చింది. ఈ కొద్ది క్షణాలు ఉపయోగించుకోవాలనుకున్నాను. పిచ్చిపిల్లలు! చాలా దూరం ప్రయాణం చేయడం వల్ల అలసిపోయి గాఢ నిద్రలో వున్నారు. చిట్టి తై తన చేతిని తమ్ముని తలపై వుంచింది. బాబు తన చేతిని అక్కపై వేసి పడుకున్నాడు. తన స్థానంలో తమ్ముణ్ణి ఎలా సముదాయించాలో పాపకు అర్థమైనట్లు కనపడింది. నిజం చెప్పాలంటే నిద్రపోతున్న పిల్లల వంక చూస్తూ నిలబడడంతో అలసిపోయేదాన్ని కాదు. అందుకు అలవాటు పడ్డా! విచార భారం నన్ను కృంగదీస్తూనే వుంది. బహుశా పిల్లల గురించి ఎక్కువ చెప్పానేమో! నువ్వు ఇంకా బ్రహ్మచారివి. నువ్వు తండ్రివి అయిన తర్వాత ఇప్పుడు నేను చెప్పింది చాలలేదని అనుకుంటావని చెప్పగలను. పిల్లల్ని గురించి రోజంతా చెప్పగలను. యుద్ధ సమయంలో నా వంటి వాళ్లు వున్నారో లేదో నాకు తెలియదు. కానీ తప్పకుండా వుండి వుంటారు. నా వంటివాళ్లు గనుక వుంటే, ఈ కథ విన్నప్పుడు ఆ కాలాన్ని నిందిస్తారని నా గట్టి నమ్మకం.

"ఇప్పుడు పిల్లలు ఎలా వున్నారు?" అని అడిగా.

"బాగానే వున్నారు... అయితే, నా దగ్గర లేరు"

హావ్ నవ్వడం ప్రారంభించింది. నాకు ఇబ్బందిగా వున్నట్లు తోచింది. ఎవరి పట్లో కోపంతో వున్నట్లు అనిపించింది. కారణం తెలుసుకోవాలని విఫలయత్నం చేశాను. మాట్లాడకుండా కూర్చున్నాను. ఆమె చెప్పసాగింది.

"పిల్లల్ని మళ్లీ ముద్దు పెట్టుకున్నాను. ముద్దుల వర్షం కురిపించాలని నా కోర్కె. తెల్లవారక ముందే జంగ్‌తో కలిసి బయలుదేరా. దురదృష్టం వెన్నాడింది. ప్రతిఘటన పోరాట సమయంలో రాబోయే కష్టాల్ని ఊహించడం కష్టం. గ్రామం విడిచి కొంతదూరం వెళ్లామో లేదో తుపాకి కాల్పుల శబ్దం వినపడింది. పరుగెత్తుకెళ్లి కొండెక్కాం. వెనుదిరిగి చూసేసరికి ప్రతిచోటా పొగ మేఘాలు కనపడ్డాయి. పిల్లల ఏడుపు కూడా వినపడింది. ఆ ఏడ్పు నా పిల్లల ఏడ్పు మాదిరిగానే ఉంది. "నా పిల్లల ఏడ్పులా వుంది" అని జంగ్ వైపు తిరిగి అన్నాను.

"నెమ్మదిగా వుండు. నేను చూస్తాను..." అన్నాడు.

పక్కనే వున్న సావో చెట్టు ఎక్కాడు.

"ఏమన్నా కనపడిందా?"

"ఆ.. చూస్తున్నాను..."

"ఏమిటి?"

సమాధానం కోసం ఎదురు చూడకుండానే సులభంగా ఎక్కడానికి అనువైన చెట్టు చూశాను. చివరివరకూ ఎక్కి కిందకు చూశాను. పట్టపగలు కావడం వల్ల ప్రతిదీ కనపడుతోంది. శత్రువు లువాను, పిల్లల్ని తీసుకుపోతున్నాడు. అందులో సందేహం లేదు. లువా కొంచెం పేచీ పెట్టేసరికి తుపాకి బాయినెట్‌తో వీపులో పొడిచాడు. ఆ దృశ్యం చూడలేక చేతులతో గట్టిగా కళ్లు మూసుకున్నాను. నాకు తల తిరుగుతున్నట్లుగా వుంది. హృదయమంతా కలిచినట్టుగా వుంది. లోగడ నాకు జరిగినట్లుగానే ఆమె సర్వనాశనం అవుతోందని తలిచాను. వాళ్లు పిల్లల్ని ఎందుకు తీసుకుపోతున్నారో అర్థం కాలేదు. "ఇక్కడ స్థావరాల ఏర్పాటు బాధ్యత నేను తీసుకోకపోయినట్లయితే ఇదంతా జరిగేది కాదు కదా!" అని అనుకున్నాను. చెట్టు మీద నుండి పడిపోదామా? అని కూడా అనుకున్నాను. కానీ ఆ పని చేయలేకపోయాను.

నేను పార్టీ సభ్యురాలిని. ఆ సమయంలో దేనిని గురించీ పెద్దగా పట్టించుకోలేదు. పార్టీ సభ్యురాలిగా నిరుపయోగమైన చావుకు సిద్ధం కాకూడదని భావించాను. అదే నన్ను ఆపింది. చెట్టుపై నుండి దిగి, హావ్ దిగిరా అని జంగ్ కేకవేశాడు. చెట్టు దిగిన తర్వాత నాకు కళ్లు తిరిగి స్పృహ లేకుండా పడిపోయాను. జంగ్ సహాయం చేశాడు. "వాళ్లు లువాను, పిల్లల్ని పట్టుకున్నారు. నన్ను వదిలిపెట్టు. ఎక్కడికీ పోను" అన్నా, కళ్లు నీళ్లకుండలయ్యాయి.

"ప్రశాంతంగా వుండు. మనం చూద్దాం" అన్నాడు జంగ్.

నేను స్పృహతప్పి గడ్డిమీద పడిపోయాను. కానీ వెంటనే లేచాను.

"గ్రామంలోకి తప్పకుండా తిరిగి వెళ్లాలి" అన్నా.

"ఎందుకు? నువ్వు అనుభవించావుగా. మళ్లీ వాళ్ల ఉచ్చులో ఎందుకు పడతావు?" అని జంగ్ వేడుకొన్నట్లుగా అన్నాడు.

అతని మాటలు లెక్కచేయలేదు. అంతా కళ్ల ఎదుటే జరుగుతోంది. పిల్లల్ని మళ్లీ చూడలేదు. నాకు మనసు మనసులో లేదు. అదృష్టం కలిసి వచ్చి వారిలో ఒకరినైనా దక్కిస్తుందని గుడ్డి ఆశతో వున్నాను. శత్రువు వెళ్లిపోయే వరకు వుండి కొండ కిందికి దిగాను. నన్ను ఆపలేక జంగ్ కూడా నా వెంట వచ్చాడు.

హావ్ మాట్లాడ్డం మానేసింది. కళ్లు నీళ్లతో నిండి వున్నాయి. కథ చెప్పమంటే మరింత బాధపడుతుందని అడగలేకపోయాను. చాలాసేపు అయిన తర్వాత, "షికారు కెళ్దామా?" అన్నా నెమ్మదిగా.

నా మాటలు ఆమె పట్టించుకోలేదు. తన కథలో లీనమైపోయినట్లుగా, "ఆ రకంగా తిరిగి గ్రామం చేరుకున్నాం. ఇద్దరు పిల్లల్లో ఒక్కరూ లేరు" అన్నది.

ఈ దుర్మార్గపు ఎత్తుగడ ఎందుకు వేశారో మొదట నాకు అర్థం కాలేదు. తర్వాత తెలిసింది. నన్ను, జంగ్‌ను అరెస్టు చేయడానికి ఆ గ్రామాన్ని చుట్టుముట్టారు. మమ్మల్ని పట్టుకోవడంలో ఎప్పుడైతే విఫలమయ్యారో, పిల్లల్ని తీసుకెళ్లాలని ఆలోచించారు. వాళ్లు పిల్లల్ని చంపలేదు. ఎందుకు తీసుకెళ్లారో తెలుసా? పిల్లల్ని పట్టుకెళ్లడం ద్వారా నన్ను లొంగదీయాలని, పిల్లలకోసం నేను లొంగిపోతానని. ఆ ప్రాంతంలోని గెరిల్లా స్థావరాల సమాచారాన్ని వాళ్లకు తెలియజేస్తానని వాళ్ల అంచనా. ఈ దుర్మార్గపు ఆలోచనకు ప్రధాన కారకుడు టూటూ. అతణ్ణి మేము లోగడ పట్టుకున్నాం. కానీ తప్పించుకుపోయాడు. అతనికి నేను తెలుసు. నేను ఏం చేస్తుంటానో కూడా తెలుసు. లువాను, పిల్లల్ని లాంగ్‌హాంగ్ కేంద్రానికి తీసుకెళ్లారు. లువాను చెరచి అవమానం చేసిన తర్వాత విడిచిపెట్టారు. "మీ అమ్మకోసం మిమ్మల్ని పట్టుకున్నాం. మీ అమ్మ దుర్మార్గపు పనులకు సహాయం చేస్తోందని తెలిసేటట్లు చేయడానికే ఈ పని చేశాం" అని టూటూ పిల్లలతో చెప్పాడు. పిల్లలకు తిండి పెట్టకపోగా కొట్టారు. హీప్‌లో, హీప్‌మీ ప్రాంతాల నుండి తమ స్థావరాల నిర్మాణానికి తీసుకుపోయిన వారిముందు అవమానపరిచారు. వాళ్లు ఆ విషయం నాతో తర్వాత చెప్పారు. ఈ సంగతి నాకు తెలియాలనే వాళ్లు ఆ విధంగా చేశారు. పిల్లలపై జరుగుతున్న ప్రతి అకృత్యం నాకు తెలియాలని వారి కోర్కె. పిల్లలు ఆకలికి తాళలేకపోయేవారు. తై సైనికుల ఇళ్లకు పోయి అడుక్కొచ్చేది. అది ఇద్దరూ తినేవారు. తర్వాత పిల్లలు అడుక్కోకుండా థామస్ కట్టుదిట్టం చేశాడు. తై ఎలుకలను పట్టుకుని కాల్చి, బాబుకు పెట్టి తాను తినేది. మేమంటే సానుభూతి వున్న సైనికులు, వారి భార్యలు దొంగతనంగా రాత్రిపూట పిల్లలకు ఆహారం తెచ్చిపెట్టేవారు.

నన్ను గురించి చెప్పమని తైని టూటూ కొట్టాడని నాకు తెలిసింది. అందుకు తై ఏమి సమాధానం చెప్పిందో తెలుసా. 'మా అమ్మ ఎప్పుడో చచ్చిపోయింది" అని చెప్పింది. అలాంటి సమాధానం చెప్పగల తెలివి తేటలు పాపకు లేవని నాకు తెలుసు. మా వైపుకు వచ్చి పని చేస్తున్న సైనికులకు అలా చెప్పమని చెప్పినట్లు నాకు తర్వాత తెలిసింది.

కార్వీ నుండి సాయంత్రం తిరిగివచ్చిన తర్వాత గ్రామస్థులు ఈ కథలు చెబుతున్నప్పుడు వేలకొలది సూదుల్ని నా శరీరంలో గుచ్చుతున్నట్లు వుండేది. ఆ కథలు ఇంక వినలేకపోయేదాన్ని. ఈ బాధలు ఇంకా ఎక్కువ కాలం భరించలేనేనే భయం కలిగింది.

(ఇంకా వుంది)

సినిమా కబుర్లు

బండెనుక బండి కట్టి...

'మా భూమి' విడుదలై 30 సంవత్సరాలు గడిచిపోయాయి. మూడు దశాబ్దాలు పూర్తి అయిన ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టీవీలలో స్పెషల్ కవరేజీలు, పత్రికలలో వ్యాసాలు వస్తున్నాయి.

'మా భూమి' సహరచయితగా నా జ్ఞాపకాలను, అనుభూతులను నలుగురితో ముఖ్యంగా నేటి తరం యువతతో పంచుకోవడం ఉచితమనిపిస్తోంది.

'మా భూమి' చిత్రానికి చారిత్రక నేపథ్యం ఉంది. ఆ గాథ వెనుక పెత్తందారుల దోపిడీలు, దౌర్జన్యాలకు తరతరాలుగా నలిగిపోయిన జనం వేదన ఉంది. బానిస బతుకుల నుంచి విముక్తి కోసం కలలు కన్న వారి తాతముత్తాతల కలల సాకారం ఉంది. పీడితులలో, పీడితుల పట్ల లావాలా పొంగే కసి ఉంది. సామాజిక న్యాయం పట్ల అవగాహన ఉంది. దానికోసం ఏ త్యాగాలకయినా వెనుదీయని నిబద్ధత ఉంది. మనుషులు మరుగయినా పోరాటాలు సజీవంగా నిలిచిపోతాయనే శాస్త్రీయ దృక్పథం ఉంది. అన్నిటికీ మించి చావో రేవో తేల్చుకుందామనే తెగింపు ఉంది. ఈ భావజాలంతో నిండిన జనాల గుండె చప్పుళ్లే మా భూమికి జీవం పోశాయి. మా భూమి సినిమాకు కిషన్ చందర్ నవల 'జబ్ ఖేత్ జాగ్ ఉరే' ఆధారమయినా, ఆ నవలను యథాతథంగా అనుకరించలేదు.

నవల వేరు. సినిమా వేరు. ఒక మంచి నవల సినిమాకి పనికిరాదు. దాన్ని సినిమా పరిమితుల చట్రంలో కుదించలేమని సినీ పండితులు అభిప్రాయపడతారు. అలాగే, పాత్రల అనుభూతులను, అనుభవాలను, ఘర్షణను సినిమా చెప్పినంత వేగంగా కానీ, కుదించి కానీ నవల చెప్పలేదు. ఘర్షణ లేని జీవితం కానీ, కథ కానీ ఎక్కడా ఉండవు. ఘర్షణ విశ్వజనీనతకు జీవశాస్త్రపరంగా ఆధారం ఉంది. ఘర్షణలతో నిండిన పరిణామక్రమంలోనే మన శరీరాలు రూపుదిద్దుకున్నాయి. ఎక్కడైతే జీవితం ఉందో అక్కడ ఘర్షణ ఉంది. ప్రతి ఘర్షణకు ఆరంభం, పెరుగుదల, ముగింపు ఉంటాయి. కానీ మా భూమి ఘర్షణకు ముగింపు ఈనాటికీ రాలేదు. ఏ నాటికైనా వస్తుందనే ఆశతోనే జీవిద్దాం.

'మాభూమి' ఒక ప్రధాన పాత్ర చుట్టూ అల్లిన కథ కాదు. అది జనం కథ. వారి పోరాటాల వీర గాథ. మా భూమి సినిమా మొదలు పెట్టేనాటికి ఆ జనం చాలా మంది జీవించే ఉన్నారు. ఆ పోరాట అనుభూతులు, అనుభవాలు, గాయాలు వారి హృదయాల్లో ఆరని జ్యోతుల్లాగా వెలుగుతూనే ఉన్నాయి. అందుకే మా భూమి స్క్రిప్టుకి ఒక సాధికారత కలిగించడానికి, తెలంగాణా వీర పోరాటంలో వివిధ స్థాయిల్లో పాల్గొన్న వారితో ముచ్చటించడం జరిగింది. వారు చెప్పిన అనేక విషయాలను అవసరమైనంతమేరకు వాడుకోవడం జరిగింది.

ఇలా స్క్రిప్టుకి తుది రూపం ఇవ్వడానికి ముందు రీసెర్చి వర్క్ జరిగింది. గౌతం ఘోష్, పార్థ బెనర్జి, నర్సింగరావు, నేను ఆ పోరాటపు రోజుల్లో పోరాటం ఉధృతంగా జరిగిన తెలంగాణా జిల్లాలో పర్యటించాం. గౌతం ఘోష్, పార్థ బెనర్జీకి తెలుగు రాదు. మాతో మాట్లాడిన వారెవరికీ ఇంగ్లీషు రాదు. అందువల్ల ఇంటర్వ్యూలన్నీ నేను, నర్సింగరావు చేశాము. ఆ రోజుల్లో టేపురికార్డర్లు విరివిగా వాడుకలో లేవు. ఒక వేళ ఉన్నా అవి మాకు అందుబాటులో లేవు. అందుకే వాళ్లు చెప్పిన వివరాలన్నీ నోట్ బుక్‌లో రాసుకుని తరువాత వాటిని ఇంగ్లీషులోకి అనువదించి గౌతంఘోష్‌కి ఇచ్చేవాడిని.



ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు, వారి భార్య కమలగారు ఆనాటి పోరాట గాథలను కళ్లకు కట్టినట్టుగా చెప్పారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సామాన్య జనం భాగస్వామ్యాన్ని, వారి త్యాగాలను విపులంగా వివరించారు.

దొరలు, పెత్తందారుల దోపిడీని, వారి ఆటవిక పాలనను, రజాకార్ల ఆగడాలను సామాన్యజనం పూసగుచ్చినట్టు చెప్పారు. సుమారు 50 సంవత్సరాల వయసు ఉన్న ఒక మహిళ, రజాకార్లు ఆడవాళ్లను ఆగం చేశారని చెప్పింది. ఆ మాట చెబుతున్నప్పుడు ఆమె మొహంలో కదలాడిన బాధ, ఆమె కళ్లలో పరుచుకున్న నీలినీడలు అలా ఆగమైన నిస్సహాయ మహిళల బాధకి ప్రతీకగా నిలిచాయి.

17 సంవత్సరాల ప్రాయంలోనే దళనాయకుడిగా ఎదిగి, రజాకార్లతో, తరువాత యూనియన్ సైన్యంతో పోరాడిన అబ్బాస్ అలీ బేగ్ ఎన్నో విషయాలు చెప్పారు. భూస్వాముల కబ్జా నుండి విడుదల చేసిన భూమిని పంపకం చేసినప్పుడు ఆయనకి 10 ఎకరాలు వచ్చింది. తరువాత ఆయనను అరెస్టు చేసి బీదర్ జైలుకు తరలించారు. ఆయన జైల్లో ఉన్నప్పుడే, ఆ భూమి తిరిగి దొరల చేతుల్లోకి పోయింది. 1978లో ఆయనను మేము కలిసినప్పుడు జీవనోపాధి కోసం సైకిల్ మీద పూలు పెట్టుకుని అమ్ముకుంటున్నాడు. ఇది మచ్చుకి ఒక ఉదాహరణ మాత్రమే. అందరి విషయంలోనూ అలాగే జరిగింది. ఇలా ఎంతమందో ఎన్నో విషయాలు చెప్పారు. ఎన్నో పాటలు పాడారు. ఒక్క పాట మట్టుకు నాకు ఇంకా జ్ఞాపకం ఉంది.

తలుపు మలుపుల చేరి
బలుపు కర్రలు పట్టి
కొట్టరా ఒక దెబ్బ చెల్లయ్యా
కణత పగిలేటట్లు అక్కయ్యా,

చిట్టెడు కారాన్ని
గట్టిగా పట్టండి
కండ్లల్ల జల్లండి
కత్తితో పొడవండి

ఇంతైన భయమేల చెల్లయ్యా
ఇంతైన భయమేల అక్కయ్యా.

ఈవిధంగా రీసెర్చి ముగించుకుని హైదరాబాద్ వెళ్లాం. నేను ప్రతిరోజూ ఉదయమే స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి, 1946, 47, 48 నాటి వార్తా పత్రికలు (తెలుగు, ఇంగ్లీషు) పరిశీలించి తెలంగాణా పోరాటానికి సంబంధించిన ప్రతి విషయాన్ని రాసుకునేవాడిని. ఇదే గాక తెలంగాణా సాయుధ పోరాటాన్ని చిత్రించిన పుస్తకాలను కూడా చదివాను.

ఈవిధంగా స్పేడ్ వర్క్ పూర్తి అయిన తర్వాత, 'స్క్రీన్ ప్లే' గురించి అసలైన చర్చలు మొదలయ్యాయి. మేం నలుగురం చర్చల్లో ఉండేవాళ్లం. మాతోపాటు 'మా భూమి' సహనిర్మాత రవీంద్రనాథ్, గద్దర్ కూడా చర్చల్లో పాలు పంచుకునేవాళ్లు. మేం సేకరించిన సమాచారాన్ని అవసరమైన సందర్భాల్లో వాడుకుని, కిషన్ చందర్ నవలకు తుది స్క్రీన్ ప్లేను రూపొందించడం జరిగింది. మా భూమి స్క్రీన్‌ప్లే సమిష్టి కృషి.

తరువాతి అంశం సంభాషణలు. పూర్తిగా తెలంగాణాకి సంబంధించిన కథ కాబట్టి సంభాషణలన్నీ తెలంగాణా మాండలీకంలోనే ఉండాలని అనుకున్నాం. ఆ మాండలీకమే మా భూమి సినిమాకి ఆయువుపట్టు. 1971లోనో 72లోనో నేను వెలుగు అనే చిన్న నాటికను రాశాను. అందులో పూర్తిగా తెలంగాణా మాండలీకాన్నే వాడాను. ఆ నాటిక, అందులో వాడిన మాండలీకం నరసింగరావుకి బాగా నచ్చాయి. అందుకే మేమిద్దరం సంభాషణలు రాయాలని నిశ్చయించుకున్నాం. ఇద్దరం ఒకేసారి సంభాషణలు రాయలేము. అది సాధ్యమయ్యే పని కూడా కాదు. అందుకే సినిమా ఫస్ట్ హాఫ్ అంటే హీరో సూర్యాపేట వదిలి హైదరాబాద్ వెళ్లేదాకా సంభాషణలను నేను రాశాను. సెకండ్ హాఫ్ నర్సింగరావు రాశాడు. ఫస్ట్ హాఫ్‌ని నర్సింగరావు, సెకండ్ హాఫ్‌ని నేను అవసరమైన చోట ఎడిట్ చేశాం. ఇలా స్క్రీన్ ప్లే, సంభాషణలు పూర్తి అయ్యాయి.

అయితే 'మా భూమి' స్క్రిప్ట్ వర్క్ ఏ హోటల్ గదిలోనో, లేక ఏ గెస్ట్‌హౌస్‌లోనో జరగలేదు. చిక్కడపల్లిలో 150 రూపాయలకు అద్దెకి తీసుకున్న ఒక రేకుల షెడ్డులో జరిగింది. ఫోన్ వసతి కూడా సరిగ్గా లేని ఆ షెడ్డులో మేమంతా చెమటలు కక్కుకుంటూ పని చేసేవాళ్లం.

'మా భూమి' షూటింగ్ ప్రారంభమైంది. నా దురదృష్టవశాత్తూ, ఆ సమయంలోనే నేను మేడ మెట్ల మీది నుంచి జారిపడ్డాను. వెన్నెముకకు దెబ్బ తగిలింది. రెండు వారాల పాటు పూర్తి బెడ్‌రెస్ట్ తీసుకోమని డాక్టర్ చెప్పడంతో షూటింగ్‌లో పాల్గొనలేకపోయాను. తరువాత శెలవు దొరకలేదు. 1977-79 మధ్యన కాలేజీలో నేను ఒక్కడినే ఇంగ్లీషు లెక్చరర్ని. నాకు శెలవు ఇస్తే మొత్తం క్లాసులు సఫర్ అవుతాయి. కాబట్టి ప్రిన్సిపాల్ శెలవు ఇవ్వనని కచ్చితంగా తేల్చి చెప్పాడు.

'మా భూమి' సినిమా యూనిట్‌లో నాకు తెలిసినంత మట్టుకు చాలా మందికి సినిమా అనుభవం లేదు. సినిమా రంగంలో ప్రత్యక్షంగా పరిచయం ఉన్నవాళ్లను వేళ్లమీద లెక్కించవచ్చు. సహనిర్మాత రవీంద్రనాథ్, కాకరాల, రూపశిల్పికుమార్, శకుంతల, ఈ నలుగురినీ మినహాయిస్తే, మిగతా వారెవరికీ, అంతకు ముందు సినిమాలకు పనిచేసిన అనుభవం లేదనే అనుకుంటాను. గౌతంఘోష్ కూడా అంతకుముందు 'హంగ్రీ ఆటమ్స్' అనే డాక్యుమెంటరీ చిత్రం మట్టుకే తీశాడు. ఇలా చాలామందిమి కొత్తవాళ్లమైనా సినిమా బాగా వచ్చింది. 'మా భూమి' సంభాషణలు తెలంగాణాలో బాగా పాపులర్ అయ్యాయి. తాము మాట్లాడుకునే వాడుక భాషనే పాత్రల నోటి నుండి వింటున్నప్పుడు వారు పాత్రలతో తమని ఐడెంటిఫై చేసుకోవడం మాత్రమే గాక సహానుభూతిని కూడా పొందారు. మా భూమి పాటలన్నీ ప్రజాదరణ పొందాయి. పోరాటపు రోజుల్లో యాదగిరిగారు రాసిన 'బండెనుక బండి కట్టి' పాట దాన్ని పాడి అభినయిస్తూ గద్దర్ చేసిన నృత్యం థియేటర్లలో ఎంత మందితోనో నృత్యం చేయించింది. సుద్దాల హనుమంతు గారు రాసిన 'పల్లెటూరి పిల్లగాడ' పాట, దాని చిత్రీకరణ ప్రేక్షకులతో కంటతడి పెట్టించింది. ఆ పాట పాడిన సంధ్య తరువాత మా భూమి సంధ్యగా స్థిరపడిపోయింది. వింజమూరి సీతగారి సంగీతం, కమల్ నాయర్ ఛాయాగ్రహణం సినిమాని ఎలివేట్ చెయ్యడానికి బాగా దోహదపడ్డాయి.



సాయి చంద్, నరసింగరావు, కాకరాల, భూపాల్, శకుంతల– ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి నటి, నటుడి పేరు చెప్పి తీరాల్సిందే. తమ పాత్రలతో శారీరకంగా, మానసికంగా మమేకమై నటించారు. ఇతర సాంకేతిక వర్గమంతా, చిత్రాన్ని సహజంగా తీర్చిదిద్దడానికి ఎంతో శ్రమించారు. రచయిత పేపరు మీద మట్టుకే రాస్తారు. దాన్ని ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా స్క్రీన్ మీద రాసేది దర్శకుడు మాత్రమే. అలా రాశాడు కాబట్టే, గౌతం ఘోష్ దర్శకత్వం అందరి ప్రశంసలూ పొందింది. 'మా భూమి' జాతీయ అంతర్జాతీయ ఫిలింఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడింది. 'మా భూమి' మీద అన్ని పత్రికలూ రివ్యూలు రాశాయి. దాదాపు అన్నీ పాజిటివ్‌గానే ఉన్నాయి. 'కళాత్మక విలువలు నిండిన, నూటికి నూరు పాళ్ల రాజకీయ చిత్రం మా భూమి' అని 'ఎకనామిక్ టైమ్స్'(24-4-80) రాస్తే, 'తెలుగు సినిమా పరిశ్రమలో మా భూమి ఒక కొత్తపుట తెరిచింది' అని ప్రజాశక్తి (13-4-80) రాసింది.

'మా భూమి' అఖండ విజయం సాధించింది. ఈ అద్భుత విజయం చిత్ర యూనిట్ సభ్యులందరి కృషితో ముడిపడి ఉంది. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో అంకిత భావంతో శ్రమించడం వల్ల మాత్రమే ఈ విజయం సాధ్యమైంది. 1979 సంవత్సరానికి గౌతం ఘోష్, పార్థు బెనర్జి, నరసింగరావు, నేను ఉత్తమ స్క్రీన్‌ప్లేకిచ్చే 'నంది అవార్డు'ను అందుకున్నాం.

'మా భూమి' 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఈ తరుణం మా చిత్ర యూనిట్ సభ్యులందరికీ సంతోషాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తుంది. వారి హృదయాలు ఆనాటి జ్ఞాపకాలతో నిండిపోయి, ఆ బరువుకి గతంలోకి జారిపోయి, వాటిని నెమరవేసుకుంటాయనుకోవడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 'మా భూమి' యూనిట్ సభ్యులందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. 'మా భూమి' యూనిట్ సభ్యులలో కొంతమంది ఈనాడు మన మధ్యన లేరు. వారికి నా శ్రద్ధాంజలి.

- ఎస్.ఎమ్ ప్రాణ్ రావు

చూద్దామా

క్రెమ్లిన్ నగరంలో ఎన్ని విశేషాలో...

క్రెమ్లిన్ మ్యూజియం

రష్యా అనగానే ఎవరికైనా టక్కున గుర్తొచ్చేది లెనిన్. ఇంకా విప్లవం, మాస్కో నగరం, తరువాత సోవియట్ అధికార పీఠానికి నెలవయిన క్రెమ్లిన్ కూడా జ్ఞప్తికి వస్తాయి. అనేక గోపురాలతో చక్కని నిర్మాణాలు... చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడతో ప్రకాశిస్తూ ఉండే క్రెమ్లిన్, మాస్కో నగరంలో ఒక భాగమే అయినా అది కూడా ఒక ప్రత్యేక నగరంగా పేరు పొందింది. క్రెమ్లిన్‌లోని జార్ చక్రవర్తులు నిర్మించిన గోపురాలు, శిఖరాలు వారి కళావైభవాన్ని చాటిచెప్తాయి. నాటి రాణులు, రాజులు ఉపయోగించిన వజ్రవైఢూర్యాలు, ఆభరణాలు కళ్లు మిరుమిట్లు గొల్పుతాయి. సెయింట్ స్కీ గార్డెన్‌లో గల లెనిన్ స్మారక చిహ్నం, మ్యూజియంగా మలచిన ఆయన నివసించిన గదులు క్రెమ్లిన్‌కు ప్రత్యేక ఆకర్షణ.

క్రెమ్లిన్‌కు గొప్ప చరిత్ర ఉంది. అయితే భవిష్యత్తులోనూ దీని గొప్పతనమేమీ తరగదని చెప్పు కోవడానికి సందేహించాల్సిన అవసరం లేదు. క్రెమ్లిన్ 12వ శతాబ్దంలో ఏర్పడింది. మంగోల్ దాడులతో 1238వ సంవత్సరం వరకు మాస్కో నగరం ఎప్పుడూ మారణహోమంలా ఉండేది. ఇవాన్‌దిగ్రేట్ కాలంలో ఆ దాడులు ఆగిపోయాయి. దాంతో క్రెమ్లిన్ నగరం కూడా కాస్త కుదుటపడింది. అప్పట్లో మాస్కోలో ఎక్కువగా చెక్కతో ఇళ్లను నిర్మించుకునేవారు. తరచూ జరిగే అగ్నిప్రమాదాల వల్ల అవి దగ్ధమయ్యేవి. ఈ తాకిడి క్రెమ్లిన్ నగరానికీ ఉండేది. అయితే ఆ నగరం వీటన్నిటికీ తట్టుకుంది. నేటికీ క్రెమ్లిన్ నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.

దాదాపు ఇరవైఏడున్నర హెక్టార్ల విశాలమైన ప్రాంతంలో క్రెమ్లిన్ నగరం విస్తరించి ఉంది. ఈ నగరానికి దక్షిణాన మోస్క్వా నది సరిహద్దుగా ఉంది. మిగిలిన మూడు పక్కలా లోతైన కందకాలతో దుర్భేద్యమైన కోట ఉంటుంది. చుట్టూ ఎత్తయిన ప్రహరీ, మధ్యమధ్యలో శోభాయమానంగా ప్రకాశించే గోపురాలు, బురుజులు, శిఖరాలతో ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. క్రెమ్లిన్‌లో అనేక భవనాలు, కట్టడాలు, చర్చిలూ ఉన్నాయి. ప్రహరీ చాలా వెడల్పుగా ఉంటుంది. అప్పట్లో ఈ కోటలోని సైనికులకు ఆహారపదార్థాలను అందించడానికి వచ్చే ఏనుగులు ఈ గోడల మీద ఏ ఇబ్బంది లేకుండా నడిచేవట!

క్రెమ్లిన్ నిర్మాణం

15వ శతాబ్దంలో క్రెమ్లిన్‌కు పునర్నిర్మాణం జరిగింది. ఆ శతాబ్దానికి చెందిన ఇవాన్ చక్రవర్తి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. క్రెమ్లిన్ పునర్నిర్మాణం కోసం దేశదేశాల నుండి నిర్మాణ నిపుణులను, గొప్ప గొప్ప శిల్పకారులను, చిత్రకారులను రప్పించాడు. క్రెమ్లిన్ పునర్నిర్మాణం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. ఇటలీ నుంచి మిలిటరీ ఇంజనీర్లను పిలిపించారు. క్రెమ్లిన్ చుట్టూ కోటగోడలా ఉన్న ఇరవై అడుగుల మందాన గల ప్రహరీ గోడను అప్పుడే కట్టారు. మధ్యమధ్యలో నేడు మనకు ఆకర్షణీయంగా కనపడే బురుజులు, శిఖరాలు, గోపురాలు కూడా అప్పుడే నిర్మితమయ్యాయి. అనేక దివ్యసౌధాలు, ప్రాంగణాలతో చర్చిలు కూడా వెలిశాయి. పునర్నిర్మాణ సమయంలో అనేక పాత భవనాలను కూలగొట్టి వాటి స్థానంలో అనేక నూతన సౌధాలను నిర్మించారు. విశాలమైన వీధులతో అందమైన క్రెమ్లిన్ నగరం తయారైంది. అది రష్యా రాజపీఠంగా మారిపోయింది.

అయితే పీటర్ చక్రవర్తి వచ్చిన తరువాత అంతా తారుమారైంది. ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను తన రాజధానిగా చేసుకున్నారు. ప్రస్తుతం లెనిన్ గ్రాడ్‌గా చెప్పుకుంటున్న సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను తీర్చిదిద్ది 1712లో తన రాజధానిగా మార్చేసుకున్నారు. దాంతో క్రెమ్లిన్ నగరంలో సందడి తగ్గిపోయింది. అప్పటి నుండి దాదాపు 206 సంవత్సరాల పాటు పీటర్స్‌బర్గ్ రాజధానిగా కొనసాగింది. సోవియట్ విప్లవానంతరం 1918లో మళ్లీ మాస్కోకు గుర్తింపు వచ్చింది. క్రెమ్లిన్‌కూ తిరిగి ప్రాధాన్యత లభించింది. దాంతో రష్యా అధికార పీఠం మళ్లీ క్రెమ్లిన్‌కే మారింది.

ఆకర్షించే గోపురాలు

క్రెమ్లిన్ నగరంలోని అద్భుతమైన గోపురాలు చూపరులను ఎంతగానో ఆకర్షిస్తాయి. క్రెమ్లిన్ గోడ మధ్యమధ్యలోనూ దాదాపు ఇరవై గోపురాలు బాగా అలరిస్తాయి. సెంటస్కాయా, యుగ్లోవాయా, స్పాసకాయా, ఆర్సెన్లాన్యా వంటి టవర్లు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయి. యుగ్లోవాయా టవర్‌ను 1492వ సంవత్సరంలో నిర్మించారు. క్రెమ్లిన్ రక్షణకు ఈ గోపురం కీలకస్థానం వంటిది. అందుకే ఈ గోపురాన్ని చాలా దృఢంగా నిర్మించారు. యుద్ధ సమయంలో సైనికుల అవసరార్థం ఒక బావిని కూడా తవ్వించారు. ఆ బావిని నేటికీ సందర్శకులు తిలకించొచ్చు. అంతేకాదు ఈ గోపురం లోపలి నుంచి నెగ్లిన్నాయా నదిలోకి ఒక రహస్య మార్గం కూడా ఉంది. ఈ గోపురం సౌందర్యంతో పాటు ఈ అదనపు వింతలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి.

క్రెమ్లిన్‌లో గల గోపురాలన్నిటిలో ట్రాయిట్సాకాయా టవర్ ఎత్తైనది. దీన్ని ట్రినిటీ టవర్ అని కూడా అంటారు. ఇది 80 మీటర్ల ఎత్తులో ఆకాశాన్ని తాకుతుందా అనిపిస్తుంది. ఈ గోపురాన్ని సందర్శించాలంటే కుతఫాయా టవర్ దాటి వెళ్లాలి.

కుతఫాయా టవర్

దీని పేరే చాలా తమాషాగా ఉంటుంది. అతి సిగ్గరులయిన స్త్రీలు కొంతమంది దుస్తుల మీద దుస్తులు వేసుకుని తమాషా బొమ్మల్లా ఉండేవారు. ఆ ముద్దుగుమ్మలను రష్యన్లు 'కుతత్సాయా' లేక 'కుతఫాయా' అని పిలిచేవారు. ఈ గోపురం అలా కనిపిస్తుందట. అందుకే దీనికి ఆ పేరు పెట్టారు.

బోరోవిట్స్కాయా అనే గోపురాన్ని క్రెమ్లిన్‌కు ప్రవేశద్వారంగా చెప్పుకోవచ్చు. ఈ గోపురం, దాని చుట్టుపక్కల గల నిర్మాణాలూ గట్టి చెక్కతో నిర్మించారు. రష్యన్ భాషలో బోర్ అంటే చెక్క అని అర్థం. అందుకే ఈ గోపురానికి బోరోవిట్స్కాయా అనే పేరు వచ్చింది.

టెంటిస్కాయా అంటే అతి రహస్యం అని అర్థం. టెంటిస్కాయా టవర్‌లో కూడా రహస్యాలు చాలానే ఉన్నాయి. నిజానికి పురాతన కాలంలో ఇంకా



క్రెమ్లిన్ ఛాంబర్



బోరోవిట్స్కాయా టవర్

క్రెమ్లిన్ టవర్స్

ఎక్కువ రహస్యాలుండేవి. రహస్య మార్గాలు, ద్వారాలు, రహస్య జలాశయాలు అనేకం ఉండేవి. సీక్రెట్ టవర్‌గా పిలిచే ఈ టవర్‌కు ఆ లక్షణాలన్నీ ఉన్నాయి. ఇటలీకి చెందిన మార్క్ ఫ్రియాజిన్ అనే ఆర్కిటెక్ట్ ఈ గోపురానికి రూపకల్పన చేశాడు.

బెక్లిమిషేవ్ అనేది పెద్ద టవరు. బెక్లిమిషేవ్ అనే వ్యక్తి పేరు మీద ఈ గోపురం నిర్మితమైంది. ఆయన ప్రిన్స్‌వాసిలీ కాలం నాటివాడు. ఎప్పుడూ వితండవాదం చేసేవాడు. ఆయన ఒక సారి ప్రిన్స్‌వాసిలీతో కూడా వితండవాదం చేశాడట. దీంతో ఆ రాజుకు కోపం వచ్చి మరణశిక్ష విధించాడు. 1525వ సంవత్సరంలో ఈ సంఘటన జరిగిన నాటి నుండీ ఈ గోపురాన్ని ఆ పేరుతో పిలుస్తున్నారు. తర్వాతి కాలంలో ఈ టవర్‌ను జైలుగా మార్చారు. జార్‌చక్రవర్తులను ఎదిరించిన వారిని ఈ జైలులో పెట్టసాగారు.

ఆర్మరీ

క్రెమ్లిన్‌లో ఇంకా నాటి రాణులు, రాజులు తిరిగిన విశాలమైన, విలాసవంతమైన మందిరాలను కూడా చూడొచ్చు. అయితే ఇప్పుడు వాటిని మ్యూజియంలుగానూ, కాన్ఫరెన్సు హాలులుగానూ, ఆఫీసులుగానూ మార్చారు. ఆర్మరీ అలాంటిదే. కాన్‌స్టాంటిన్ టాన్ అనే ఆర్కిటెక్ట్ 1851లో డిజైన్ చేసిన ఆర్మరీ ప్రస్తుతం ఒక పెద్ద మ్యూజియంగా చెలామణి అవుతోంది. ఈ మ్యూజియంలో నాటి వస్తుసముదాయంతో పాటు, విలువైన వజ్రవైఢూర్యాలను ఇతర ఆభరణాలను కూడా ప్రదర్శిస్తున్నారు. యురీడోల్గొరుకీ అనే యువరాజు పానీయం సేవించిన వెండి పాత్రను కూడా మనమక్కడ చూడొచ్చు. ప్రిన్స్ వ్లాడిమిర్ మోనోమాక్ ధరించిన టోపీతో పాటు అనేక చిత్రవిచిత్రమైన వస్తువులను తిలకించొచ్చు. ఇటువంటి వస్తు సంపదలు ఇక్కడ దాదాపు లక్ష దాకా ఉన్నాయట!

ఆర్మరీలో వజ్ర వైఢూర్యాలకు ఒక ప్రత్యేక విభాగం ఉంది. ఆ విభాగం సందర్శకులకు కనువిందు చేస్తుంది. అందులో నాటి రాజులు, రాణులు ఉపయోగించిన వజ్రాలు, రత్నాలు, ఆభరణాలను ప్రదర్శిస్తారు. అక్కడే మూడున్నర కిలోగ్రాముల బరువు తూగే స్వర్ణాభరణం దగ్గరి నుంచీ ఇంకా ఎన్నో ఆభరణాలు వజ్రవైఢూర్యాల వరకు ఇక్కడ సందర్శనార్థం ఉంచుతారు. నేటికీ కొత్త కొత్త వజ్రాలను ఈ మ్యూజియంలో చేరుస్తూ దీని ప్రాముఖ్యతను పెంచుతున్నారు. ఇందిరా గాంధీ పేరుతో మెరిసిపోయే ఒక వజ్రం కూడా ఇక్కడ దర్శనమిస్తుంది.

19వ శతాబ్దంలో నిర్మించిన గ్రాండ్ క్రెమ్లిన్ ఆర్మరీకి సమీపంలోనే ఉంది. ఇది పేరుకు తగ్గట్టు చాలా గ్రాండుగా ఉంటుంది. ఇందులో ఏడువందలకు పైగా విశాలమైన గదులూ, చావడులూ ఉన్నాయి. ఇది సందర్శకులను ఎంతగానో అబ్బురపరుస్తుంది. అప్పట్లో ఇది జార్‌చక్రవర్తుల నివాసంగా ఉండేది. ప్రస్తుతం ఈ భవనంలో లెజిస్లేటివ్ పార్లమెంటరీ సమావేశాలు, కార్యకలాపాలను జరుపుతున్నారు.

ఆకర్షణీయమైన చర్చిలు

క్రెమ్లిన్‌లోని చర్చిలు ఎంతో అపురూపంగా ఉంటాయి. అందులో కెథెడ్రల్ ఆఫ్ ది ఎసంప్షన్ చర్చి ఒకటి. దీన్ని 1479వ సంవత్సరంలో నిర్మించారు. జార్‌చక్రవర్తులందరికీ ఈ చర్చిలోనే పట్టాభిషేకం జరిగింది. ఈ చర్చిలోని విచిత్రమైన చిత్రాలు నాటి చిత్రకారుల కళానైపుణ్యానికి అద్దం పడుతున్నాయి. ఈ చర్చి గోడలు, పైకప్పు కూడా చక్కటి చిత్రాలతో చూపరులను విశేషంగా ఆకర్షిస్తాయి. ఆండ్రీరుబ్లేవ్ అనే ప్రముఖ చిత్రకారుడు చిత్రించిన ఒక పెయింటింగు కూడా ఈ చర్చిలో ఉంది. 1960లో ఈ చిత్రకారుని షట్‌శతజయంతోత్సవాలను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆ సంవత్సరాన్ని 'రుబ్లేవ్ సంవత్సరం'గా పిలుచుకున్నారు కూడా. అంతటి కీర్తి గల ఆండ్రీరుబ్లేవ్ తన చిత్రకళానైపుణ్యంతో ఈ చర్చికి మెరుగులు దిద్దారు. క్రెమ్లిన్‌లోని చర్చి ప్రాంగణంలో అడుగు పెట్టిన ప్రతి ఒక్కరినీ అక్కడి చిత్రాలు, శిల్పకళా నైపుణ్యం ఎంతగానో ఆకర్షిస్తుంది.

క్రిస్మ్ ఛాంబర్

కెథెడ్రల్ చర్చి ఆఫ్ ది ఎసంప్షన్‌కు ఉత్తరాన చర్చ్ ఆఫ్ ది ట్వెల్వ్ ఎపోస్టిల్స్ అనే చర్చి ఉంది. దీన్ని 1653వ సంవత్సరంలో నిర్మించారు. ఐదు చిన్న చిన్న గోపురాలతో ఈ చర్చి అతి సుందరంగా ఉంటుంది. ఈ చర్చిలో అన్నిటి కంటే ఒక పెద్ద గది ఉంటుంది. దీన్ని క్రిస్మ్ ఛాంబర్ అంటారు. కారణం, మతపరమైన కార్యక్రమాలకు అవసరమయ్యే పదార్థాన్ని(క్రిస్మ్) అక్కడే తయారుచేస్తారు. ఆ గదిలో 280 చదరపు మీటర్ల వైశాల్యం కలిగిన ఒక పెద్ద స్టవ్‌ను పెట్టారు. అప్పటి నుంచి ఆ గదికి క్రిస్మ్ ఛాంబర్ అనే పేరు వచ్చింది. మతపరమైన సమావేశాలను, ఇతర కార్యక్రమాలను కూడా ఇక్కడే నిర్వహించేవారు. ప్రస్తుతం ఈ గదులను విలువైన రాతప్రతులు, పుస్తకాలు మొదలుగువాటిని భద్రపరచడానికి ఉపయోగిస్తున్నారు.

లెనిన్ స్మారక చిహ్నం

టెయింట్ స్కీ గార్డెన్‌లో లెనిన్ స్మారకచిహ్నం ఉంది. దీన్ని 1967వ సంవత్సరంలో నెలకొల్పారు. నిజానికి లెనిన్‌కు, క్రెమ్లిన్‌కు అవినాభావ సంబంధముంది. 1918 నుండి 1923వ సంవత్సరం వరకు లెనిన్ క్రెమ్లిన్‌లోనే నివసించాడు. ఆయన నివసించిన గదులకు ఎటువంటి మార్పులూ చేయకుండా అదే విధంగా ఉంచి మ్యూజియం ఏర్పాటు చేశారు. ఆయన రాసుకున్న టేబుల్, కూర్చున్న కుర్చీ మొదలైన వస్తువులను లెనిన్ ఉన్నప్పుడు ఎలా ఉన్నాయో ఇప్పుడూ అలానే ఉంచడం వల్ల సందర్శకులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. అక్కడ లెనిన్ అధ్యయనం చేసిన 2000లకు పైగా గ్రంథాలను దర్శించవచ్చు. క్రెమ్లిన్‌లో సందర్శకులను విశేషంగా ఆకర్షించేది ఇదే!

క్రెమ్లిన్‌లోని అతి పెద్ద భవన సముదాయాలన్నిటిలోకి ప్రముఖమైనది క్రెమ్లిన్ ప్యాలెస్ ఆఫ్ కాంగ్రెసెస్ భవన సముదాయం. దీన్ని 1961వ సంవత్సరంలో నిర్మించారు. దాదాపు 800 గదులు, హాల్లు ఇందులో ఉన్నాయి. 26 లిఫ్టులూ, 16 ఎస్కలేటర్లు ఉన్నాయి. ఇక్కడి హాల్లలోనే ముఖ్యమైన సమావేశాలను, కళాప్రదర్శనలను నిర్వహిస్తుంటారు.

బోరోవిట్‌స్కాయా గేటు ద్వారా క్రెమ్లిన్‌లోకి ప్రవేశించినవారు ఓ అద్భుతలోకంలో మునిగిపోతారు. తిరిగి ట్రినిటీ గేటు దగ్గరికి వచ్చినప్పుడు గానీ వారు మామూలు లోకంలోకి రారు. ట్రినిటీ గేటులోంచి బయటికొచ్చినప్పుడు "బొబ్లొ టేకా ఇమెని లెనినా" అనే మెట్రోస్టేషన్ కనిపిస్తుంది. ఆ స్టేషన్‌లో రైలెక్కి మిగతా సందర్శనీయ స్థలాలను చూడొచ్చు. కానీ మాస్కో పర్యాటకులను ఎక్కువగా ఆకర్షించేది క్రెమ్లినే!



ఆర్మరీ



లెనిన్ స్మారక చిహ్నం

క్రెమ్లిన్ చర్చి



కంటి 'పాప'లే కరవైతే... ఇంటి దీపమేది?

-కె.అంజన

"ఈసారైనా ఆడికంటూ ఓ పిల్ల దొరికితే బాగుండు. ఒక ఇంటోడవుతాడు. మా రోజుల్లో ఆడి వయసోళ్లు చక్కని చుక్కలాంటి పెళ్లాంతో, సిసింద్రీల్లాంటి పిల్లలతో కళకళలాడుతుండేవారు. ఇలా మొండిగోడల్లా మొహం వేళ్లాడేసుకొని కూర్చునేవాళ్లా! ఖర్మ కాకపోతే..."

"ఆ... ఆడపిల్లలు తేరగా దొరుకుతున్నారు. తీసుకొచ్చి నీ మనవడితో పెళ్లి చేయడానికి?"

"అదికాదురా! ఆడి బాధ చూడలేకపోతున్నా! ఆ పొలం అమ్మైనా సరే ఓ పిల్లను కొనుక్కొచ్చి కట్టబెట్టండ్రా నాయనలారా!! మొన్నటికి మొన్న పొరుగు రాష్ట్రం వెళ్లారు పిల్లకోసం. కాళ్లూ, చేతులూ ఊపుకుంటూ వచ్చారు. ఈసారి ఎలాగైనా పిల్లను తేవాల్సిందే. నా మనవడికి పెళ్లి చేయాల్సిందే..."

"ఏయ్ ముసల్దానా! నోర్మూసుకొని అట్టా కుక్కి మంచంలో పడుండు. ఊరకే నసపెడితే పిల్ల దొరుకుద్దా...ఏదో ఒకటి చేసి ఆడికంటూ ఆడతోడు ఏర్పాటుచేయాలన్నదే మా తపన కూడా..."

"అబ్బా... ఆపండి. ఇద్దరూ ఓ... పోటీ పడి డైలాగులు చెప్పేస్తున్నారు. వినలేక చెవులు పగిలిపోతున్నాయి. అసలు నాకు నాలుగు పదుల వయసు దాటుతున్నా పెళ్లి కాకపోవడానికి మీరే కారణం..."

"ఏంటీ...మే...మా...!"

"అవును. ముమ్మాటికీ మీరే..."

"ఇప్పటికైనా నీకు పెళ్లికావాలని మేం వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటుంటే...నువ్వేంట్రా మామీద విరుచుకు పడుతున్నావు?"

ఇది విఠలాచార్య సినిమాలో సీను కాదు. అందులో ప్రతినాయకుడు చూసే మాయా దర్పణం అంతకన్నా కాదు. అందులో కనిపించే భవిష్య దర్శనం అసలే కాదు. ఇలాంటి సన్నివేశాలు, మాటలు, కోపతాపాలు, ఆవేదనలు, అసంతృప్తులు... అన్నీ మన ముందు జరుగుతున్నవే. కాకపోతే ప్రస్తుతానికి మన రాష్ట్రంలో లేవు. మన కళ్ల ముందూ కాదు. ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు కోకొల్లలు.

"అయినా ఆడపిల్లలకు ఇంత కరవొచ్చిందా? మగ పిల్లలకు పెళ్లిళ్లు కానంత సమస్యగా వుందా? నమ్మశక్యంగా లేదే!" అనిపించొచ్చు. కఠోర వాస్తవాలు అంకెల రూపంలో కళ్ల ముందుండగా అలాంటి అనుమానాలేల?! స్త్రీ పురుష నిష్పత్తిలో మహిళల సంఖ్య అంతగా ఎందుకు తగ్గుతోంది? కారణాలేంటి? ఏ రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది? పర్యవసానాలేంటో చూద్దాం...

అబ్బాయే ఎందుకు?

కడుపులో నలుసు పడిందన్న మరుక్షణం నుంచి ఒకటే కంగారు. ఆ పుట్టబోయేది అబ్బాయో అమ్మాయోనని. ఆ మాయదారి పరీక్ష చేయించేవరకు మనసు మనసులో వుండదు. కాలు నేల మీద నిలవదు. అలా వుంది కాబోయే తండ్రుల మన:స్థితి. అబ్బాయైతే ఓకే. ఆల్ హ్యాపీస్. అదే అమ్మాయైతే... వెనకాముందూ చూడకుండా...మారు ఆలోచన లేకుండా వదిలించుకోవడమే. మరి సుపుత్రుడైతేనే కదా పున్నామ నరకం (వుందో లేదో ఎవరికీ తెలీదు సుమా) నుంచి కాపాడేదీ! ఆస్తులను పోగేసేది. ఇంటి పేరును నిలబెట్టేది. రేపు ఇంత ముద్ద పెట్టేది? ఇన్ని గొప్ప అవకాశాలున్నాయనుకోబట్టే అబ్బాయిని కావాలనుకుంటారు. అదే అమ్మాయైతే అంతా ఖర్చే. పైగా పెళ్లి చేయాలంటే కట్నాలు పోయాలి. ఎందుకీ జంఝాటమంతా అనుకుంటారు. అన్నిటినీ మించి అమ్మాయిల పట్ల చిన్నచూపు. వివక్ష. అన్నీ కలసి ఆడ పిల్లలను పిండం రూపంలో వుండగానే హతమార్చే రేంజ్‌కి



మను కన్వర్

ఎదిగిపోయాం.

సిగ్గు... సిగ్గు...

ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం మన దేశంలో ప్రతి సంవత్సరం దగ్గర దగ్గరగా పది లక్షల మంది ఆడ శిశువులను అబార్షన్ల పేర అంతం చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పుకోవాలంటే అంతమంది ఆడపిల్లల్ని వదిలించుకుంటున్నారు. పంజాబ్, హర్యానా, బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్‌లో బాలికల భ్రూణహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. పదేళ్ల కిందట వేసిన జనాభా లెక్కల ప్రకారం ఏ రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య ఎలా వుందో చూద్దాం. పంజాబ్ -874, చండీఘర్ -773, హర్యానా-861, ఢిల్లీ -821, రాజస్థాన్ -922, ఉత్తరప్రదేశ్ -898, సిక్కిం -875, ఆంధ్రప్రదేశ్ -978, తమిళనాడు -986, ఒరిస్సా -972, బీహార్ -921 (ప్రతి వెయ్యి మంది పురుషులకు) మహిళలున్నారు. తమిళనాడులోని సేలం జిల్లాలో ఒక తెగ ఆడపిల్ల పుడితే చాలు నిర్దాక్షిణ్యంగా చంపేస్తోంది. రాజస్థాన్‌లోని దేవ్రా గ్రామంలో ఆడపిల్లలు పదుల సంఖ్యలో మాత్రమే వున్నారంటే నమ్మగలరా!

బహుభర్తృత్వం

"ఆడపిల్ల అరిటాకు లాంటిది. ముల్లొచ్చి అరిటాకు మీద పడ్డా ... అరిటాకు వెళ్లి ముల్లు మీద పడ్డా నష్టం అరిటాకుకే" అని పెద్దలు చెప్పిన మాట నిజమే సుమా అనుకోవాల్సి వస్తోంది. ఆడపిల్లల సంఖ్య తగ్గిపోవడంతో మహిళలు, పిల్లలు పడే బాధలు చెప్పనలవి కాకుండా వున్నాయి. సమాజంలో ఆడపిల్లల సంఖ్య తగ్గడంతో పెళ్లి కుమార్తెల కొరత ఏర్పడింది. అబ్బాయిలకు అమ్మాయిలు దొరకడమే గగనమైపోతోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఒక మహిళ ఇద్దరు పురుషులను పెళ్లాడవలసి వస్తోంది. మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లలో కొన్ని తెగల్లో ఇది బాగా వుంది. ఇప్పుడు గుజరాత్‌లో కూడా కనిపిస్తోంది. అక్కడ అలాంటి బహుభర్తృకలెందరో భారంగా, బలవంతంగా రోజులీడుస్తూ కనిపిస్తారు. రాజస్థాన్‌లోని భిల్వారాకు చెందిన మను కన్వర్ పరిస్థితి అదే. ఆమెకు మొదట మోహన్ సింగ్‌తో వివాహమైంది. మోహన్ సోదరుడు సోహన్ సింగ్‌కు పెళ్లి కాలేదు. పెళ్లిళ్ల పేరయ్య కాళ్లా వేళ్లా పడ్డా, మ్యారేజ్ బ్యూరో వాళ్లకు చెప్పినా అతని సమస్య తీరనే లేదు. అక్కడికీ కట్నం కూడా అక్కర్లేదని చెప్పాడు. అయినా అమ్మాయే దొరకలేదు. విసిగి వేసారిపోయిన సోహన్ తన అన్నతో ఒక ఒప్పందానికొచ్చాడు. దాని ప్రకారం అన్న భార్యను ఇతను కూడా పంచుకుంటాడు. ఊహకే అందకపోయినా... మారు దారి లేక మను అందుకు ఒప్పుకుంది మను. ఇప్పుడామెకు ఇద్దరు భర్తలు!

పెళ్లి కావాలంటే...
పొరుగు రాష్ట్రం పోవాల్సిందేనా!

నిజంగానే... అంత అవసరం వచ్చిపడింది. పైన చెప్పుకున్న రాష్ట్రాల అబ్బాయిలు పెళ్లికాని ప్రసాదుల్లా, ముదురు బెండకాయల్లా ఎంతకాలం వుంటారు చెప్పండి. దాంతో పెళ్లి కుమార్తెను వెతుక్కుంటూ పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. భాష, కులం, తెగ, ఆచార వ్యవహారాలు ... ఏవీ పట్టింపు కాదు. అమ్మాయైతే చాలు. డబ్బు పోసి భార్యలను కొనుక్కొచ్చుకుంటున్నారు. హర్యానా, పంజాబ్‌లో కేవలం 5 వేల రూపాయలకు కూడా అమ్మాయిలను కొనుక్కొచ్చుకున్న ఉదంతాలున్నాయి (విచిత్రమేమంటే అక్కడ గేదెలు కూడా 40 వేల రూపాయలు పలుకుతాయి). దీని ప్రభావం మహిళలమీద మామూలుగా లేదు. హర్యానాలో ఇలాంటి నరకయాతన భరించలేక మహిళలు తనువు చాలించడాన్ని బట్టే పరిస్థితి తీవ్రత అర్థమౌతుంది. భర్త కుటుంబంలో, చుట్టుపక్కల ఇళ్లల్లో మాట్లాడే భాష వేరు. తను చిన్నప్పటి నుంచి మాట్లాడిన భాష వేరు. వారి ఆచారాలు, సంస్కృతి వేరు. వీరిది వేరు. పైగా వారేం మాట్లాడుతున్నారో కూడా ఈమెకు అర్థంకాదు. అతని తరఫు వారి వేధింపులు, ఛీవాట్లు, ఏడుపులు, పెడబొబ్బలు మొదలు. నా అన్నవాళ్లు లేక, కష్టం చెప్పుకోవడానికి భాష రాక, ఓదార్చే దిక్కులేక కుమిలి కుమిలి ఏడ్చి మరణమే శరణమనుకుంటున్నారు అమాయక మహిళలు. పైగా ఇలా కొనుక్కొచ్చుకున్న మహిళలకు ఎటువంటి రక్షణ వుండదు. కోర్టు రిజిస్ట్రేషన్ వుండదు. చట్టపరమైన హోదా కూడా లభించదు. ఎటువంటి ఆర్భాటం లేకుండా తూతూమంత్రంగా తంతు జరిగిపోతుంది. వీరికి సరైన ఆహారం, బట్టలు కూడా ఇవ్వరు. లైంగిక దోపిడీ అంతా ఇంతా కాదు. భర్తే కాకుండా అతని రక్తసంబంధీకులు, స్నేహితులు కూడా ఆమె శరీరాన్ని వాడుకుంటారు. ఇన్నిటిని భరిస్తూ మహిళలు జీవచ్ఛవాల్లా బతుకులీడుస్తుంటారు. పైగా ఇలా కొనుక్కున్న మహిళలను తిరిగి మరొకరికి అమ్మే పెద్దమనుషులకూ కొదవులేదు. పేద కుటుంబాలకు చెందిన మహిళలను బలవంతంగా ఎత్తుకొచ్చిన సంఘటనలు అనేకం. దీన్ని బట్టి ఆడవాళ్ల సంఖ్య తగ్గితే వారి విలువ, గౌరవం పెరుగుతుందన్న కొందరి వాదన తప్పని తెలుతోంది.



ఇలా ఇవ్వడం అలా తీసుకోవడం

వ్యవసాయ ప్రధాన రాష్ట్రమైన హర్యానాలో సంపదలకు కొదవే లేదు. కాకపోతే పారిశ్రామికీకరణ, యంత్రాల వాడకం పెరగడంతో వ్యవసాయంలో మహిళల పాత్ర బాగా తగ్గింది. దాంతో అక్కడ కుటుంబాలకు, సమాజానికి మహిళల అవసరం తగ్గింది. ఇది కూడా వారు ఆడపిల్లలను వద్దనుకోవడానికి గల కారణాల్లో ఒకటిగా తయారైంది. అక్కడ ఆడపిల్లలు, మహిళల సంఖ్య తక్కువగా వుండడంతో .... పెళ్లి కుమార్తెల కొరత ఏర్పడుతోంది. దాంతో అక్కడో సంప్రదాయం మొదలైంది. ఒక అమ్మాయిని అత్తగారింటికి పంపాలీ అంటే మరో అమ్మాయిని ఈమె పుట్టింటికి పంపాలి. ఆమె సోదరుడికి సులభంగా పెళ్లి కావాలంటే... ఇదొక మార్గం మరి (కొంచెం అటూ ఇటూగా మన కుండ మార్పిడి పద్ధతిని తలపిస్తుంది). ఇటీవల కొన్ని తెగలలో ఈ ఇచ్చిపుచ్చుకునే ధోరణి బాగా పెరిగిపోతోంది.

అనర్థాలు అన్నీ ఇన్నీ కావు

సమాజంలో ఆడపిల్లల సంఖ్య దారుణంగా తగ్గిపోవడంతో ఎన్నో అనర్థాలు కలుగుతాయి. ఎలాగోలా అల్ట్రాసౌండ్ పరీక్షల నుంచి బయటపడిన ఆడపిల్లలు ఆ తర్వాత పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. మహిళల కొరత ఎక్కువగా వున్న రాష్ట్రాలనే చూడండి. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలలో మహిళలు లైంగిక బానిసత్వంలో మగ్గుతున్నారు. ఆడపిల్లలపై అత్యాచారాలు, దాడులు, హింస పెచ్చు పెరిగిపోతోంది. పరాయి రాష్ట్రాలకు సైతం కోడళ్లగా వెళ్లాల్సి వస్తోంది. పైగా పరాయి భాష, సంస్కృతి. ఆడపిల్లల కిడ్నాప్, బాల్య వివాహాలు, అత్యాచారాలు, వ్యభిచారం పెరిగిపోతున్నాయి. ఆత్మహత్యలు పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో చిన్నారులకు చదువు, వైద్యం, పౌష్టికాహారం అందడంలేదు. వారికి అన్నీ కరవే. తాము ఎదిగే వయసులోనే మరో ప్రాణికి ప్రాణం పోయాల్సి వస్తోంది. పేద కుటుంబాల్లో యువకులకు పెళ్లిళ్లు కావడమే కష్టమౌతోంది. ఇప్పటికే వారికి చేసేందుకు పనిలేక, పెళ్లిళ్లు కాక చెట్ల కింద కూర్చుని చీట్ల పేక ఆడుకుంటూ యువకులు కాలం గడపాల్సి వస్తోంది. మామూలుగా సదరు గ్రామాలలో 18 సంవత్సరాలు నిండేసరికి పెళ్లి వయసొచ్చినట్టు భావించి పెళ్లి చేసేస్తారు. ప్రస్తుతం 30 ఏళ్ల పైబడుతున్నా పెళ్లి ఘడియకోసం ఎదురుచూస్తుండాల్సి వస్తోంది. మరెన్ని సమస్యలు ఎదురౌతాయో చూడాలి.

మానవత్వమా ఏది నీ చిరునామా?

ఆడపిల్లల పట్ల అంతటి కాఠిన్యం ఎందుకో! అంత వివక్ష, చిన్న చూపు ఎందుకో!! మూఢ విశ్వాసాలకు, ఆధునిక విజ్ఞానం తోడై వారి ప్రాణాలను, మానాలను, మనశ్శాంతిని తోడేస్తోంది. సంపన్న రాష్ట్రమైన హర్యానాలో అల్ట్రాసౌండ్ యంత్రాలను వ్యానుల్లో పెట్టుకొని తిప్పుతూ పుట్టబోయేది ఆడో మగో చెప్పేస్తున్నారు. అందుకు మళ్లీ కోడ్ మాటలు. 'జై శ్రీకృష్ణ' అంటే పుట్టబోయేది మగబిడ్డ అని అర్థం. 'జై మాతాకీ పూజా కరో' అంటే ఆడశిశువు జన్మిస్తుందని సూచించడం. ఇలాంటి పద్ధతుల్లో ఆడపిల్లను అంతం చేయడం కుదరని పక్షంలో మరో మార్గాన్ని ఎంచుకుంటారు. పంజాబ్‌లో ఆడపిల్ల పుడితే ఆసుపత్రి గేటు దగ్గరే వదిలేసి వెళ్లిపోయే సంఘటనలు ఎన్నో. ఆ పసిగుడ్డు కుక్కలు, పందులు, చీమలకు ఆహారమై ... అనంతవాయువుల్లో కలిసిపోతుంది. భూమి మీదకొచ్చాక చిన్నారులకు ఆహారం అందించకుండా, ఆకలితో మాడి చనిపోయేలా వదిలేస్తారు. తడి గుడ్డతో ఊపిరాడనివ్వకుండా ఒత్తేస్తారు. ఇలా ఎన్నో మార్గాలు. పైగా హర్యానా పట్టణకుటుంబాలలో మరో ట్రెండ్ కనిపిస్తోంది. తమకు పుట్టబోయే సంతానం ఇద్దరూ అబ్బాయిలే కావాలనుకుంటున్నారు. తమకు కలగబోయేది అబ్బాయే అని తెలిసే వరకూ అబార్షన్లు చేయించుకుంటున్నారు. ఆడపిల్లలను పొరుగు రాష్ట్రాలనుంచి కొనుక్కోవాల్సి రావడంతో ఆ వ్యాపారం చేసే వారు పెరిగిపోయారు. తమ బిజినెస్‌కోసం పేద ఆడపిల్లలను బలవంతంగా ఎత్తుకు రావడం, అమ్మడం కూడా చేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో మరో విచిత్రం కనబడుతుంది. 'కేవలం 200 రూపాయలకే విముక్తి' అన్న రాతలు ఓ క్లినిక్ తలుపుల మీద తాటికాయంత అక్షరాల్లో కనిపిస్తాయి. వీరు అబార్షన్ల ప్యాకేజీ కూడా ప్రకటించారు. మొదటి నెలలో అబార్షన్ చేయించుకుంటే 200తో అయిపోతుంది. అదే ఐదవ నెలలో అయితే 950 రూపాయలు చెల్లించాలట. ఎంత దయ? ఎంత జాలి? స్థానిక మాఫియాల నాయకత్వంలో ఈ క్లినిక్ వెలిగిపోతోంది.

తప్పు తనది కాదు

మన సమాజంలో పురుషుడే అధికుడు. సంపాదనాపరుడు. కుటుంబమూ, సమాజమూ అతనే అధికుడని చెప్తాయి. అంగీకరిస్తాయి. అతను కూడా వాటిని అలాగే వుండాలని కోరుకుంటాడు. ఇలాంటి భావనే మగపిల్లల పట్ల మమకారాన్ని, ఇష్టాన్ని పెంచుతుంది. అదే ఆడపిల్లల్ని పుట్టకమునుపే పరీక్షలు చేయించి మరీ చంపేందుకు పురికొల్పుతోంది. అడ్డూఅదుపూ లేకుండా సాగిపోతున్న శిశుహత్యల వల్ల సమాజంలో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతోంది. మహిళా ఉద్యమకారుల ఒత్తిడివల్ల 1994లో పిఎన్‌డిటి చట్టం తీసుకొచ్చారు. 96 నుంచి ఉనికిలోకి వచ్చినా నిరాఘాటంగా భ్రూణహత్యలు సాగిపోతూనే వున్నాయి. బాలికలను భారంగా భావిస్తున్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలి. శిశు హత్యలకు, భ్రూణహత్యలకు అడ్డుకట్ట వేసే దిశలో నిఘా కమిటీలు వేసి ప్రభుత్వమే పర్యవేక్షించాలి. కంటి'పాప'లను మనస్ఫూర్తిగా స్వాగతించాలి. ఆడపిల్లల్ని, మహిళలను చులకనగా చూసే భావజాలం నుంచి విముక్తమైతే కానీ ఇవన్నీ సాధ్యం కావు.

★



వెనిల్లా ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు

పాలు - 1 1/2 కప్పు
ఉప్పు - చిటికెడు
పాల మీగడ - 1 1/2 కప్పు
పంచదార - ముప్పావు కప్పు
మైదాపిండి - 1 1/2 కప్పు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూన్

తయారుచేసే పద్ధతి

మైదాపిండి, రెండు స్పూన్ల పాలు కలిపి, పేస్టులా తయారుచేసి వుంచుకోవాలి. మిగిలిన పాలు బాగా కాగిన తర్వాత మైదాపిండి పేస్టు, ఉప్పు, పంచదార వేసి గరిటతో కలియబెడుతూ సన్నని సెగపై ఉంచాలి. బాగా ఉడికి మందంగా అయిన తర్వాత దించుకోవాలి. దాన్ని చల్లార్చి ఒక ట్రేలో పోసి ఫ్రీజర్‌లో 4, 5 గంటలు వుంచాలి. తర్వాత ఐస్‌క్రీమ్‌ను గిన్నెలో పోసి మజ్జిగ కవ్వంతో కానీ ఎగ్ బీటర్‌తో కానీ చిలకాలి. వెనిల్లా ఎసెన్స్, మీగడ కలిపి మళ్లీ ట్రేలో వాక్స్ పేపర్‌వేసి ఐస్‌క్రీమ్ పోసి ఫ్రీజర్‌లో పెట్టాలి. ఐస్‌క్రీమ్ గట్టిపడిన తర్వాత సర్వ్ చేయాలి.



ఫ్రూట్ ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు

ఐస్‌క్రీమ్ పౌడర్ - 1 పాకెట్
పాలు - 1 కప్పు
నీళ్లు - 4 కప్పులు
పంచదార - 1 కప్పు
జీడిపప్పు - పావు కప్పు
యాలకులు - 10
అరటిపండు - 1
ఆపిల్ - 1
జామపండు - 1
పైనాపిల్ - సగం

తయారుచేసే పద్ధతి

ఐస్‌క్రీమ్ పౌడర్‌ను పాలలో కలిపి పేస్టులా తయారు చేయాలి. నీళ్లను బాగా మరగబెట్టాలి. ఐస్‌క్రీమ్ పౌడర్ కలిపిన పాలను ఆ నీళ్లలో పోసి కలియబెడుతూ వుండాలి. బాగా చిక్కగా అయిన తర్వాత పంచదార, యాలకుల పొడి, జీడిపప్పు వేసి వేసి చిక్కగా వుడకనివ్వాలి. తర్వాత దించి చల్లార్చి డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. కొంచెం గట్టిగా అయిన తర్వాత మజ్జిగ కవ్వంతోగానీ ఎగ్ బీటర్‌తో కానీ చిలికితే ముద్దగా అవుతుంది. సన్నగా తరిగిన పండ్ల ముక్కలు ఐస్‌క్రీమ్‌పైన వేసి సర్వ్ చేయాలి.



ఛీజ్ ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు

పాలు - 2 కప్పులు
పంచదార - 1 కప్పు
జొన్న పిండి - 1 స్పూన్
జున్ను - ముప్పావు కప్పు
బాదం పప్పు - పావు కప్పు
పిస్తా - పావు కప్పు

తయారుచేసే పద్ధతి

పాలు బాగా చిక్కగా అయ్యేంతవరకు కాచాలి. జొన్నపిండిని పావుకప్పు పాలలో కలిపి వుంచుకోవాలి. పంచదారలో నీళ్లు కలిపి తీగపాకం పట్టుకోవాలి. పాకంలో తరిగిన జున్నును కలిపి, కలియబెడుతూ వుండాలి. పాకంలో చిక్కబడిన పాలు పోసి, కొంచెం సేపు గరిటతో కలియబెడుతూ వుండాలి. బాగా చిక్కబడిన తర్వాత దించి పిస్తా, బాదంపప్పు వేసి చల్లార్చాలి. తర్వాత ట్రేలో పోసి ఫ్రీజర్‌లో 6 గంటలపాటు వుంచి సర్వ్ చేయాలి.



పనీర్ ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు

పాలు - 6 కప్పులు
నీళ్లు - అరకప్పు
పనీర్ - 2 కప్పులు
బాదంపప్పు - పావు కప్పు
పంచదార - ముప్పావు కప్పు
జొన్నపిండి - 1 స్పూన్
పిస్తా - పావుకప్పు

తయారుచేసే పద్ధతి

జొన్నపిండి అరకప్పు పాలలో కలిపి వుంచుకోవాలి. మిగిలిన పాలను బాగా కాచాలి. కొంచెం చిక్కగా అయిన తర్వాత జొన్నపిండి కలిపిన పాలు పోసి కలియబెడుతూ ఐదు నిమిషాలు పొయ్యిమీద వుంచాలి. నీళ్ళ, పంచదార కలిపి తీగపాకం పట్టుకోవాలి. తరిగిన పనీరును పాకంలో కలిపి వుంచాలి. పాలు కూడా పాకంలో కలిపి 5 నిమిషాలు పొయ్యిమీద వుంచాలి. ఉడికిన ఐస్‌క్రీమ్ దించి బాదంపప్పు, పిస్తాపప్పు వేసి చల్లారిన తర్వాత 8 గంటల పాటు డీప్ ఫ్రిజ్‌లో వుంచాలి. ★

కథ

మార్చురీ గది

- వై. కుసుమకుమారి

"మార్చురిలో శవం సూస్తావా? ఒక వంద కొట్టు నీకు సూపిస్తాను. ఊరికే సూడ్డానికి కుదరదు" సిగరెట్టు పీక ఆఖరి దమ్ములాగి పొగ వదులుతూ వాటి మధ్యలోంచి ఎర్రటికళ్లతో చూశాడు సూరిబాబు.

"ఆడ్ని నేను సూడను. ఆ శవం సూస్తే మూడు జన్మలవరకు పాపం ఎంటాడుతుందిరా! ఈడ్ని పంపుతాను సూపించురా!" అని రెండువంద కాగితాలు ఇచ్చాడు అప్పికొండ.

"ఇదేటి పెద్దసెయ్యిలా ఉందే. సరే పదా! ఉదయం వచ్చిన ఖూనీ కేసు కదా. రేపు ఉదయం పోస్టుమార్టమ్ సేస్తాం. ఎన్ని పోట్లు పడినాయి అవన్నీ లెక్కలేసుకుని పేపరోళ్లకు ఇస్తారు. అంటే కేసు గట్టిగ బిగించేద్దం అనే కదా. ఇలాటివి ఎన్నో సూసాను" తలుపు తెరిచాడు.

అప్పికొండతో వచ్చినవాడు ముక్కు మూసుకుని మార్చురీలోకి వెళ్లాడు. "ఏరా సూరిగా నీకు కంపులేదురా! వాసనకు రుమాల్ అడ్డు కూడా పనికిరావడం లేదు. నీదేం ముక్కురా!"

"అవును నేను మడిసిని కాను ముగాన్ని. నాకు అక్కడే మండుద్ది. నీలా ముక్కు, ఇంకేదో మూసుకుంతే, ఇప్పుడు రగస్యంగా ఈ శవం గాడ్ని సూసేస్తావేటి? మరదే ముక్కు మూయడాలు, భళ్లున డోకుకోవడాలు సెయ్యను. అలవాటు అయిపోయింది. శవాలకాడ కస్తూరి ఉంటాదేటి? సరే అదిగో ఆ మూల తుంగచాపలో శవం ఉంది"

భయంగా తుంగచాప వైపు చూశాడు.

"ఏయ్! శవం సూసి కళ్లు రెండు సాగదీసినావేటి? బయపడితే నువ్వేం కత్తిపోట్లు లెక్కకడతావు" అని తుంగచాప విప్పాడు.

"అందుకు కళ్లు బిగించలా. ఆడు మా వూరిలో పది పదిహేను ఖూనీలు సేసి సట్టం పరిధిలోకి రాకుండా తప్పించుకున్నాడు. అంతటోడు ఆడు. కొనప్రాణం ఉన్నా నా గొంతుముడి అట్టుకుని కసావిసామనిపిస్తాడు. ఈడికి సంపడం అంటే మా గొప్ప సరదా"

"అర్రెర్రే! ఈడు బతకడమా? కత్తులతో సీరేసినారు కదా. శాల్తీ పరమ కూనీకోరన్నమాట. ఇదిగో లెక్కలేసి, నాకొడుకు కుళ్లిపోయినట్టున్నాడు. ఈరాత్రి ఈడిని ఎలకలు కొంచెం నంజుకుంతాయి. ఆ మిగిలినది మేము కోసేసి కుట్టేసి ఇచ్చేస్తాం"

"నువ్వు ఇవ్వడానికి ఈడికి ఎవరూ లేరు. నువ్వే పాతాల"

"డ్యూటీ దిగిపోతాను నాకు సంబందం లేదు. నేను గోతిని తవ్వేటోడిలా ఉన్నానా? రాజాలా మార్చురీలో ఉంతాను. నేను సెప్పినట్టు శవాలు ఇంతాయి. ఆటిని సూడ్డానికి వచ్చినోళ్లు నా మాట ఇంతారు"

"సరే నా లెక్క అయ్యింది" పరుగులాంటి నడకతో పారిపోయాడు.

తుంగచాపలో శవాన్ని చుట్టకుండానే లేచాడు సూరిబాబు.

మార్చురీ తలుపు మూశాడు. ఆ వచ్చినవాళ్లిద్దరూ మోటార్‌సైకిల్ మీద తుర్రుమన్నారు. సూరిబాబు మొక్కలమాటున దాచిన బాటిల్ అందుకుని గటగటా తాగేసి మెల్లగా కదిలాడు. మార్చురీ అరుగు మీద కూర్చున్నాడు. సన్నగా ఏడుపు విన్పించింది.

"ఎక్కడరా ఏడుపు? సెవులారా ఇంతన్నాను" నలుదిక్కులా పరికించి చూశాడు. ఏడుపు మరింత స్పష్టంగా విన్పిస్తోంది. గుచ్చిగుచ్చి చూశాడు. మార్చురీ నిశ్శబ్దంగా, మృత్యువేదికగా ఉంది. అందులో వెలుగుతున్న డిమ్‌లైట్‌లో గోడకున్న పటం గాలికి ఊగుతూ కన్పిస్తోంది.

"కొంపదీసి ఆ ఖూనీకోర్ కొన పేణంతో ఉన్నాడా? ఛఛ అలా ఉండడానికి లేదే. మరి ఏడుపు కూత ఎవరిది?" అని మద్యం మత్తులో అన్ని వైపులా పరికించాడు.

చీకటిలో కూర్చున్న కుర్రాడు కన్పించాడు. దగ్గరగా వెళ్లాడు. పదహారేళ్లుంటాయి. వెక్కివెక్కి ఏడుస్తున్నాడు.

"రేయ్! ఎవర్రా నువ్వు? ఏటికతా ఈడ కూకోని కీసుకీసుమని ఏడుస్తున్నావు"

"నా దగ్గర డబ్బుల్లేవు"

"అయితే ఇక్కడ ఏడుస్తావా? శవాలు ఆ గదిలోంచి లగెత్తుకుని వచ్చి నీకు ఇస్తాయా? నేను ఇస్తానా?"

"నీ కాళ్లు పట్టుకుంటా. మా అయ్యను చూపవా?"

సూరిబాబుకు తన పాదాలు పట్టుకున్న కుర్రాడిని చూసి తాగినదంతా దిగిపోయింది. "ఏయ్! ఎవరు నువ్వు? సదువుకున్నోడులా ఉన్నావు. ఇదేంటి నా కాళ్లొట్టుకుంటావా? ఈ పని నేను సేసేటోడిని. నీ అయ్యను నేను చూపాలా? మీ అయ్య తప్పిపోనాడా? పదా ఎతుకుదాం"

"కాదు. అదిగో ఆ మార్చురీలో శవమై ఉన్నాడు"

"అరే ఏంది, శవం సూడ్డానికి వచ్చి నాకివ్వవలిసిన డబ్బుల్లేనందుకు ఉగ్గబట్టి ఏడుస్తున్నావా లే! పదా సూతువు కాని. నేను డబ్బు పిచ్చాడ్నే కానీ, నీలాంటి పిల్లకాయల డబ్బు ఆశించను. కళ్లు తుడిచి మార్చురీలోకి తీసుకువెళ్లాడు.

"మీ అయ్య శవం ఎప్పుడు వచ్చింది? రోగంతో ఆసుపత్రిలో సచ్చిపోయినోడి శవమేనా?"

"కాదు ఈ రోజు చంపబడిన కాలయ్య శవం"

"ఎవడు! ఈ ఖూనీకోర్ కొడుకువా? అదేందిరా శవం సూడ్డానికి ఆడదానిలా ఏడుపు లంకించినావు గాని మీ అయ్యలా నా మెడకు కత్తి రాపాడించి శవం సూడలేదు? నీకు ఆడి బుద్ధి రాలేదా?"

"మా అమ్మ ఎవరినీ హింసించకుండా, బుద్ధిగా చదువుకోమంది"

"మరి ఆ తల్లి ఎందుకు రాలేదు?"

"చచ్చిపోయింది"

ఆ కుర్రాడు తుంగచాపమీద వికృతంగా ఉన్న తండ్రిని గుడ్డివెలుగులో గుర్తించి శవం మీద పడి బావురుమన్నాడు.

"నాన్నా నాకెవరూ లేరు. నా చదువెలా? అమ్మకు ఇచ్చినమాట ఏమికాను. నువ్వు అజ్ఞాతంలోకి వెళ్లిపోయావు. నిన్నుచూసి రెండేళ్లయ్యింది. ఇప్పుడు శవంగా చూస్తున్నా" తండ్రికి తనగోడు చెప్పుకుని ఏడుస్తుంటే సూరిబాబు అలా నిశ్చేష్టుడయ్యాడు.

"నాన్నా నిన్ను చంపినవారి మీద నాకు పగలేదు. పగపెట్టుకోను. అమ్మకిచ్చిన మాట మీద చదువుకుంటాను. నీ మార్గంలోకి రాను" చెప్పి గుండెలకేసి, తలకొట్టుకుని ఏడ్చాడు.

సూరిబాబు ఆ కుర్రాడిని లేవదీశాడు.

"శవం కుళ్లింది. ఆ వాసన నీకు కొత్త. జ్వరమొస్తుంది. ఎవరూ లేరన్నావు కదా! నేను ఇక్కడ ఉన్నాను. అందుకే నిన్ను లేవనెత్తాను" చెప్పి నడిపించుకుని వెళ్లాడు. మార్చురీకి తాళం వేసి కొద్ది దూరంలో నది దగ్గరకు తీసుకునివెళ్లి ఒళ్లంతా కడిగాడు. దుస్తులు కూడా నీటిలో తడిపి పిండేసి, ఆరిపోయాక ఆ కుర్రాడికి తొడిగాడు.

"నువ్వు ఏడుస్తనే ఉన్నావు. నిన్ను సముదాయించేదానికి ఎవరూ లేరు. జాలి అనేది తెలియని నాకు ఎందుకో నిన్ను చూస్తే జాలేస్తోంది"

ఆ కుర్రాడు ఏమీ మాట్లాడలేదు.

"ఏమైనా తిన్నావా?"

"లేదు. నీ ఓదార్పు విన్నాక ఆకలి గుర్తుకు వచ్చింది"

సూరిబాబు ఏటిపక్క దారిలోంచి నడిపించుకుని మస్తాన్ టీ కొట్టుకు తీసుకువెళ్లాడు. అక్కడ నైట్ ఇడ్లీలు అమ్మకాలవుతాయి. ఆ కుర్రాడికి కొన్ని పెట్టించాడు. తాను ఒక టీ తాగాడు.

"ఏమిరా సూరిబాబు! నీ పిల్లల్ని ఒకసారి కూడా ఈడకు తీస్కరాలేదు. ఆ పిల్లగాడెవడ్రా దగ్గరుండి కుడిపిస్తున్నావు" అడిగాడు మస్తాన్.

"కావల్సినవాడేరా! సదువుకుంటున్నాడు. ఏదో కష్టంలో ఉన్నాడు. ఇద్దరం అలా ఎల్లొస్తాం" చెప్పి ఇద్దరూ ఆసుపత్రికి వెనుకపక్క చెట్టు కింద కూర్చున్నారు.

"ఇప్పుడు సెప్పు నీ పేరేంది? నీ కథేంది? నేను ఎవరికి ఇలా అడిగిన పాపాన పోలే. ఎవడి కథ వినబుద్ధికాదు. సరే చెప్పు"

"నా పేరు రాజేష్. మా నాన్న కాలేశ్వర్, కాలయ్య అనేవారు. మంచివాడే. బతకడానికి ఎన్నో పనులు చేశాడు. నేరజీవితం వైపుకు మొగ్గాడు. మా అమ్మ నెత్తినోరు బాదుకునేది. బతకడానికి ఏదో ఒకటి అనేవాడు. ఒకసారి రెండు ఖూనీలు చేశాడు. ఒక భూస్వామి కింద పన్జేసేవాడు. వాళ్లు దాచేశారు. అక్కణ్నించి నాన్న వారి అండర్‌లో ఉండేవాడు. ఆ భూస్వామి నెలయ్యే సరికి పదివేలు పంపేవాడు. ఖూనీకోరు ఇళ్లని బంధువులు వెలేశారు. నాన్న మీద బెంగపెట్టుకుని అమ్మ గుండె ఆగి చచ్చిపోయింది. బతికినన్నాళ్లు అమ్మ నాకు హింసా మార్గంవైపు మళ్లొద్దు అని చెప్పి ఒట్టు వేయించుకునేది" చెప్పి ఏడ్చాడు.

"కాలయ్య కిరాయికి చంపేటోడన్నమాట"

రాజేష్‌ను నడిపించుకుంటూ మస్తాన్ కొట్టువైపు కదిలాడు.

"పట్టణంలో పెద్దస్కూలులో చదివే నాకు అమ్మ చనిపోయిన పదిరోజులకు తెలిసింది. అమ్మను కడసారి చూడలేకపోయాను. ఆ తరువాత మా నాన్న నుంచి నా స్కూలుకు డబ్బు రానందువల్ల నన్ను ఆ స్కూలు మాష్టారు సర్కార్ హాస్టల్లో వేయించేశారు"

"ఎందుకలా నాన్న డబ్బు పంపలేదు"

"నాన్నకు భూస్వామికి ఏదో స్పర్ధలు వచ్చి వేరేవారి దగ్గరకు పోయాడట. నాన్న కోసం పోలీసులు వెతికేవారు. ఒకసారి హాస్టల్‌కు వస్తే వార్డెన్ చెప్పాడు. కాలయ్య ఏనాడూ రాలేదు. రౌడీలూ రాలేదు. ఒక మాస్టారు వచ్చి రాజేష్‌ను జాయిన్ చేశారు. ఆ తరువాత ఆ మాస్టారూ రాలేదని చెప్పారు"

"రవుడీవోళ్ల కథలు ఇలానే ఉంటాయి. నువ్వు ఈ మస్తాన్ కొట్టులో పడుకో. నీకు వేకువజామున మస్తాన్ లేపేస్తాడు. నీకు వేడి ఇడ్లీలు పెడతాడు. తిని తొలిబస్సు ఎక్కివెళ్లిపో! ఎక్కడా ఇప్పుడు జరిగినవి చెప్పకు. ఇదిగో మీ నాన్న శవాన్ని చూడడానికి ఆడెవడో ఇచ్చిన రెండు వందలు నువ్వు ఉంచుకో" అని చెప్పి ఇచ్చాడు సూరిబాబు.

"అయ్యా నేను బతికినన్నాళ్లు నిన్ను గుర్తు పెట్టుకుంటాను" గట్టిగా పట్టేసుకుని ఏడ్చాడు రాజేష్.

"ఏమన్నావు గుర్తెట్టుకుంటావా? నన్నా? నా పెళ్లాం పుస్తెలు తెంచి నా ముఖాన కొట్టి ఇద్దరు పిల్లలను తీసుకునిపోతూ "నీకు దీపం పెడతాను. నీకు వల్లకాట్లో ఇంత ముద్ద పెట్టిస్తానని వాగిపోయింది. నాకెవ్వరూ లేరు. ఉన్నతోడు ఈ శవాల కాపలా ఉద్యోగం, మందు సీసాలు, చీట్లాట తప్పితే మానవమాత్రుడు నా గురించి ఆలోచించే వాడే లేడు. నువ్వు పెద్దమాట సెప్పావు" సూరిబాబు కళ్లలో నీళ్లతిప్పుకున్నాడు.

"ఎందుకలా భార్యాపిల్లల్ని వదిలేశావు"

"ఆళ్లకి ఇంత ముద్ద పెట్టలేకనే వదిలేసా! నా తాగుడుకోసం, నా చీట్లాట కోసం. ఒంటరిగా బతుకుతున్నాను. నీ మాట విన్నాక ఇప్పుడు అనిపిస్తోంది. తప్పు చేసానా?"

"నాలాగా నీ పిల్లలు అనాథలు కారాదు. వారితో కలిసి జీవించు. తల్లితండ్రిలేని నా జీవితం ఎంత దుర్భరమో నాకు తెలుసు. నువ్వూ చూశావు. నీ బిడ్డలకు తండ్రి ఉండి లేకపోతే అంతే నరకం. నిన్ను ఈ జన్మంతా మరిచిపోను. నా తండ్రిని కడసారి చూపావు. నా తండ్రి సమాజానికి ఎంత చెడ్డచేసినా నాకు తండ్రి" మరోసారి చెప్పాడు.

సూరిబాబు విలవిల్లాడాడు.

"నేను శవాల కాపలాగాడినైనా, తాగుబోతునైనా, పేకాటరాయుడినైనా నా బిడ్డలకు తండ్రిని" మనస్సులో సూరిబాబు తర్కించుకుని "రాజేషూ ఏ హాస్టల్లో ఉండేది రాసివ్వు" అని సిగరెట్టు డొక్కు అందించాడు. రాజేష్ రాసిచ్చేసి మస్తాన్ కొట్టులో ఒక మూల పడుకున్నాడు. నిద్ర పట్టేవరకు సూరిబాబు అక్కడే ఉండి తన భార్యాపిల్లలను తలచుకుని కుమిలిపోయాడు. ఆ అర్ధరాత్రి మీద మురికివాడకు పోయాడు. తలుపుతట్టాడు.

లోపల్నించి "ఎవర్రా తలుపు తడుతుంది. ఏమి పోగలంరా! ఈ గవురితో పెట్టుకోవద్దు" గౌరి గొంతు విన్పించింది.

"నేనే గవురి. సూరిగాడ్ని"

"ఆరి నువ్వా! అదేం బుద్ధి. అర్ధరాత్రి మీద తలుపు తడతావా?" అని భళ్లున తెరిచి కోపంగా చూసింది. మస్తాన్ కొట్లో తెచ్చిన ఇడ్లీలపొట్లాం చేతిలో పెట్టాడు.

"బుద్దొచ్చిందే. పిల్లలు తిన్నారు కదా!" అని కళ్లనీళ్లు పెట్టుకుని వాకిట్లో కూర్చుండిపోయాడు.

గౌరి అయోమయంగా చూసింది. "మావా నువ్వు నువ్వేనా?"

"కానే సూరిబాబునే. నిన్ను ఏరికోరి సేసుకున్నాను. సుఖపెట్టలేకపోయాను. రాసిరంపాన ఎట్టినాను. నా ఎసనాలతో నీకు, ఇద్దరు పిల్లకాయలకు దూరమైపోనాను. ఏ బాధ పడతన్నావో" అని మట్టిగోడకు చేరగిలబడిపోయి చూశాడు.

వీధి దీపం వెలుగులో ఇద్దరు ఎదురెదురుగా కూర్చున్నారు.

ఈ బుద్ధి నాకు ఒగ్గేసినపుడు లేదా? ఇద్దరు మగనలుసులతో ఇన్ని ఇళ్లకు పనులు చేసి ఆళ్ళిచ్చిన కూడు, కూరలతో బిడ్డల్ని సాకుతున్నాను. ఆళ్లు పైలాపచ్చీసులయిపోతున్నారు. బుద్ధి సెప్పడానికి తండ్రి లేదు. ఈడ నాకు ఉంచుకుంతామని కబుర్లు ఎడతన్నారు. పిల్లలతో కాలువలో గెంతేసి సచ్చిపోవాలనిపించేది"

"నేనొచ్చానే. ఇప్పుడు డూటీలో ఉన్నాను. ఎర్రని ఎండెక్కేసరికి రిక్షాతో వస్తాను. పద పాతింటికి పోదాం. నీకు ఏ కష్టం రానీయను. అసలు తాగను. తల్లి పెమాణం"

"ఇంత మంచి బుద్ధి ఎవురు సెబితే నీ మేక మెదడికి ఒచ్చింది?"

"ఎక్కడా సెప్పకు. ఒక కూనీకోరు కొడుకు సెప్పాడు. ఆడి మాటలు నన్ను కదిలించేసాయి. నా బిడ్డలను అనాథలను సేయనే. ఆళ్లకి సదివించి మంచి తోవలో ఎట్టేదాక నిద్రపోనే నన్ను నమ్మే. నీ పాదాలసాచ్చే"

"మావా కూనీకోరు సెప్పాడంతన్నావు"

కథంతా చెప్పాడు. "నా కోసం మీ ముగ్గురున్నారు. మనం రాజేష్‌ను అప్పుడప్పుడు కలుద్దాం. వాడే నాకు గురువు. అమ్మకిచ్చిన మాట కోసం వాడు ఒంటరిగా పోరుతున్నాడు. వాడిని కన్న కాలయ్య అదృష్టవంతుడు"

గౌరి కళ్లు తుడుచుకుంది.

★

వికాసం

చూసిందల్లా కొనాలనిపిస్తుందా...

అతిగా షాపింగ్ చేయడమూ ఒక వ్యసనమే. బాధ్యత తెలియకపోవడం, మానసిక వత్తిడులు దీనికి కారణంగా చెప్పకోవచ్చు. మీరు కూడా ఈ వ్యసనం నుండి బయటపడలేక పోతున్నారా? మరి దీనిని వదిలించుకోవడం ఎలానో ఈ వారం చూద్దాం.

'మీకు ఎక్కువగా సంతోషాన్నిచ్చే పని ఏంటి?' అని అడిగితే మహిళల నుండి వచ్చే సమాధానాలలో ముందుగా 'షాపింగ్' ఉంటుంది. కొందరు షాపులు కనిపించాయంటే వాటిల్లోకి దూరి ఏవో కొనేస్తుంటారు. ఆ సమయంలో షాపింగ్ చేయాలనే వారి తీవ్రమైన కోరికను ఆపడం చాలా కష్టం. షాపింగ్ అనేది జీవితంలో పురుషుల కన్నా స్త్రీలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య. 10 మంది మహిళల్లో ప్రతి ఆరుగురు ఈ సమస్యను ఎదుర్కొంటారు.

19 నుండి 45 సంవత్సరాల వయసుగల 779 మహిళలను సర్వే చేయగా వారిలో 74 శాతం మంది ప్రతి నిమిషమూ షాపింగ్ గురించి ఆలోచిస్తుంటారని తేలింది. కొంతమంది మహిళలకు వారాంతాల్లో ఇంట్లో ఉండడం కంటే షాపింగ్ చేయడమంటే ఇష్టమట. 'షాపింగ్ మనసుకు ప్రశాంతతనిస్తుంది' అని గృహిణిగా విసిగిపోయిన లలిత అంటోంది. ఏవైనా కొత్తవి కొనుక్కోవడం, వాటిని కొనే విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం ఉండడం ఆమెకు సంతోషాన్నిస్తుందట.

ఎప్పుడూ ఇంట్లోనే ఉండేవాళ్లకు బయట అడుగుపెట్టగానే వారు అమితమైన ఆనందం పొందుతారు. అందుకు షాపింగ్ ఒకటే వారికి మంచి అవకాశం. అయితే ఇందులో నవ్వొచ్చే విషయమేంటంటే అలా షాపింగ్‌లో కొన్న చాలా వస్తువులను వాడకపోవడం. కానీ కొంతమంది తమ భర్తలు ఎక్కువ సమయాన్ని కేటాయించకపోవడం, తక్కువ డబ్బులివ్వడం వల్ల వారి కోరికను అణుచుకుంటారు. పుష్కలంగా డబ్బు ఉన్నవాళ్లైతే ఇంక చెప్పేదేముంది, వారికి అలసట వచ్చేవరకూ ఏవో కొనేస్తూ ఉంటారు.

నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ చైతన్యం కనబరచడంతో వారిని మంచి మంచి ఉద్యోగాలు వరిస్తున్నాయి. దీంతో షాపింగ్‌మాల్స్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల ప్రదర్శనశాలలు, మార్కెట్లు పురుషుల కంటే స్త్రీలతో ఎక్కువగా నిండిపోతున్నాయి. జీతాలు విపరీతంగా పెరుగుతుండడం, సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే వస్తువులు లభ్యమవుతుండడం వల్ల వారిని అదుపు చేయడం కష్టమే! ఇంకో ఆశ్చర్యకరమైన విషయమేంటంటే కొంతమంది ఆ కోరికను అణుచుకోలేక ఏమీ కొనకుండా ఒకసారి ఆ షాపులను చుట్టివస్తారు.

చదువు వల్ల, కుంగిపోవడం, విసుగు, తమను తాము తక్కువగా అంచనా వేసుకోవడం వల్ల కలిగే మానసిక వ్యధ వంటివి షాపింగు చేయాలనే కోరికను కలిగిస్తాయి.

తరచూ నిరాశ చెందేవారే ఎక్కువగా తప్పనిసరి షాపింగ్ చేస్తుంటారు. మనసు బాగా ఆందోళనగా ఉన్నప్పుడు, లేదా బాగా కుంగిపోయినప్పుడు షాపింగ్ చేయాలనే కోరిక కలుగుతుంది. ఆ సమయంలో వారికి షాపింగ్ మంచి ఉపశమనకారిగా అనిపిస్తుంది. ఆ పరిస్థితులు తారాస్థాయికి చేరినప్పుడు వారు డబ్బుల కోసం అబద్ధాలు ఆడడం, దొంగతనం వంటివి కూడా చేస్తుంటారు. దీనివల్ల ఒక్కోసారి సన్నిహితుల మధ్య సంబంధాలు దెబ్బతింటాయి. షాపింగుల కోసం విపరీతంగా ఖర్చు చేయడం వల్ల ఒక్కోసారి అంతులేని అప్పులకు దారితీసి విడాకుల వరకు పోతుంది. సంతోషాన్నివ్వని వివాహ జీవితం, తీవ్రమైన ఆత్మన్యూనతా భావం, నిరాశ వంటివి చేసే గాయాలనుండి బయట పడడానికి షాపింగ్ మాల్స్‌కెళ్లి అర్థంలేనివి కొంటూ ఆనందాన్ని పొందుతారు.

షాపింగ్ చేసే లక్షణం మహిళల్లోనే ఎందుకు ఎక్కువగా ఉంటుంది? అంటే వారు కొంత ప్రయోజనమాశించి ఆ పని చేస్తుంటారు. తమ ధ్యాసను మరల్చుకోవడానికి లేదా ఖాళీ సమయంలో భాగంగానో మహిళలు షాపింగుకు వెళ్తుంటారు. మగవారు తమ వత్తిడిని తగ్గించుకోవడానికి ఆటలు లేదా ఇతర చిన్న చిన్న పనులు చేస్తూ ఉంటారు. అయితే కొంతమంది మహిళలకు షాపింగ్ చేయాలంటే వత్తిడితో కూడిన ఒక పెద్ద పనిలాగా అనుకుంటారనుకోండి.

కొన్ని పరిష్కారమవ్వని సమస్యల వల్ల కొన్ని అనారోగ్యకరమైన అలవాట్లు దరిచేరతాయి. వివాహ జీవితంలో కలతలు, అర్థం పర్థం లేని కోరికలు వంటి వాటి వల్ల పిచ్చాపాటి ముచ్చట్లు, అనవసరమైన చిరుతిండ్లు, వత్తిడితో కూడిన షాపింగుల వైపు మొగ్గు చూపుతారు.

అరుంధతి మంచి ఉద్యోగంలో ఉంది. ఆమెకు షాపింగ్ అంటే విపరీతమైన ఇష్టం. ఖాళీ సమయం దొరికిందంటే ఒక షాపు నుండి మరో షాపుకు వెళ్తూ లోడ్ల కొద్దీ సామాను కొంటుంది. చివరికి అందులో ఎక్కువగా షెల్ఫుల్లో పెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావు. గతంలో ఆమె చదువులో వైఫల్యం, కుటుంబ సభ్యుల మందలింపుల వల్ల ఏర్పడిన ఆత్మన్యూనతా భావం వల్ల ఆమె విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టి ఏవేవో కొనేస్తుంటుంది. తన మనసులోని బాధను తగ్గించి ఒక ఉన్నత భావాన్ని, సంతోషాన్ని పొందేందుకు ఆమె షాపింగును ఉపయోగించుకుంటుంది.

వ్యసనం నుంచి బయట పడాలంటే...

★ అయితే ఈ షాపింగు చేయాలనే కోరిక మరీ ఎక్కువైతే డాక్టరును కలవడం మంచిది. ఈ అలవాటున్న వారు తమ సమస్యను తొందరగా అర్థం చేసుకోరు. అటువంటివారి సమస్యలను పరిష్కరించడానికి కౌన్సిలింగ్ అవసరం.

★ షాపింగ్ ఎక్కువగా చేసే అలవాటున్న వారి పట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికిష్టమైన ఇతర అలవాట్ల వైపు దృష్టి మరల్చాలి. వారు తీసుకునేవి అవసరమా లేదా అని ఆలోచింపజేయాలి. ఖాళీ సమయాల్లో వ్యాయామం చేయడం, తోటపనిలో నిమగ్నమవడం, మంచి విషయాలు తెలుసుకోవడం, వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకునే టేపులను వినడం వంటివి అలవాటు చేసుకోవాలి.

★ ఈ రోజుల్లో ఖాళీ సమయాన్ని వెచ్చించడానికి ఎన్నో రకాల అవకాశాలున్నాయి. అయితే మనం కొనేవి తప్పకుండా అవసరమా? అనేది ఆలోచించాలి. ఇంట్లో అందరి ఆమోదమున్న వస్తువులను తీసుకోవాలి. కావలసిన వాటిని కొనడానికి నిరాకరించొద్దు. మనం కొనాలనుకున్నది ఇంట్లో ఎవరికీ నచ్చకపోతే దాన్ని తీసుకోవడం మానేయాలి.

★ షాపింగుకు బాగా అలవాటు పడినవారు నగదును మాత్రమే ఉపయోగించండి. క్రెడిట్ కార్డును ఉపయోగించకపోవడం మంచిది. షాపింగు ఛానెళ్లు చూడడం మానేయాలి. డిస్కౌంటు షాపులకు వెళ్లకూడదు. అవసరమైన వస్తువుల లిస్టు తీసుకెళ్లి వాటిని మాత్రమే కొనాలి. మిమ్మల్ని అదుపు చేసేందుకు స్నేహితులను కానీ, బంధువులను కానీ వెంట తీసుకెళ్లండి.

★ చిత్తశుద్ధితో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి అలవాట్లకు మీరు దూరంగా ఉండొచ్చు. ★



నోరూరించే నారింజ

తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా ఉండే నారింజ పండ్ల పేరు వింటేనే నోరూరుతుంది. జ్యూసీగా ఉండే ఈ పండ్లు దాహార్తిని తీరుస్తాయి. అందుకేనేమో ఇవి ఎక్కువగా వేసవిలోనే దొరుకుతాయి. అంతేకాదు ఆరోగ్యం బాలేక, అన్నం తినలేని పరిస్థితిలో ఉన్న బంధువులను లేదా స్నేహితులను పలకరించడానికి వెళ్లేటప్పుడు ఎక్కువగా తీసుకెళ్లేది కూడా నారింజ పండ్లే. ఇవి నీరసాన్ని తరిమికొట్టి బలాన్ని పుంజుకోవడానికి దోహదపడతాయి. పిల్లలూ వీటిని ఎక్కువగా ఇష్టపడతారు. వీటిలో 'సి' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

నారింజ పండ్లలో బీటాకెరోటిన్ ఏంటిఆక్సిడెంట్ మెండుగా ఉంటుంది. అందుకే వీటిని తీసుకోవడం వల్ల చర్మం నిగనిగలాడుతుంది. అంతేకాదు వీటిలో కార్బోహైడ్రేట్లు కూడా అధికమే. కొవ్వు పదార్థం, కొలెస్టరాల్, సోడియం అతితక్కువగా ఉండే ఈ పండ్లు గుండె జబ్బు గలవారికి చాలా మేలుచేస్తాయి. ఒమెగా - 3, ఒమెగా - 6 ఆమ్లాలు సమృద్ధిగా లభించడం వల్ల డయాబెటిస్‌ను తగ్గించడంలోనూ ఉపయోగపడతాయి. ఇంకా నారింజ పండ్లలో ఫోలిక్ ఆమ్లం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి.

వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది

ఇతర జంతువుల్లోలాగా మానవ శరీరంలో 'సి' విటమిన్ దానంతట అదే తయారవ్వదు. కాబట్టి క్రమం తప్పకుండా మనం సి విటమిన్ తీసుకోవడం చాలా అవసరం. అది శరీరం త్వరగా ఎదగడానికి, గాయాలు త్వరగా నయమవడానికి, వ్యాధినిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అంటే జీర్ణశక్తిని పెంచుతుంది. కాకపోతే దీంట్లో ఖనిజాలు కాస్త తక్కువగా ఉంటాయి. అందుకని ఒక నారింజతో పాటు అరటి పండు కూడా తీసుకుంటే మనకు కావలసిన విటమిన్లతోపాటు ఖనిజాలు కూడా లభ్యమవుతాయి.

ఎక్కడ పుట్టింది?

1850లలో బ్రెజిల్‌లో ఒక సన్యాసుల మఠంలోని ఉద్యానవనంలో వారు ఒక కొత్త చెట్టును చూశారు. దానికి ఒక వింత పండు కనిపించింది. దానిలో గింజలేమీ లేవు. ఆ పండు అడుగుభాగాన



మరో చిన్న పండు దాని కవలలా ఉంది. ఎలా ఉంటుందో చూద్దామని రుచి చూశారు. అది చాలా తియ్యగా ఉండడంతో అప్పటి నుండి వాటిని వాణిజ్య పరంగా పెంచడం మొదలు పెట్టారు. వాటిలో గింజలు లేకపోవడం వల్ల అంట్లు కట్టి కొత్త మొక్కలను నాటేవారు. దాని అడుగు భాగాన బొప్పి కట్టి మానవుల బొడ్డులా ఉంది. అందుకే వాటిని బొడ్డు నారింజ పండ్లు అనేవారు.

చిన్నగా పలకలుగా ఉండే నారింజ పండ్లు చైనాలో ఎక్కువగా పండుతాయంటారు. నారింజ పండ్లలోనూ చాలా రకాలుంటాయి. ఎరుపుగా ఉండే నారింజ పండ్లను టాంటరిన్స్ అంటారు. పెద్దగా, పై చర్మం నునుపుగా ఉండే వాటిని క్లిమెంటైన్స్ అంటారు. ఏవైనాసరే తేలికగా తోలు తీసి తినేయొచ్చు. 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే ఈ పండ్లు కొన్ని పండ్లతో పోలిస్తే కాస్త ధర తక్కువనే చెప్పొచ్చు.

ఉష్ణప్రాంతాలలోనే...

నారింజ పండ్లు ఎక్కువగా ఉష్ణప్రాంతాలలోనే పండుతాయి. నారింజ చెట్లు దాదాపు 10 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. దీని ఆకులు ముదురు రంగులో మెరుస్తూ ఉంటాయి. నారింజ పూలు తెల్లగా ఐదు రెక్కలు కలిగి ఉంటాయి. తియ్యటి వాసన వెదజల్లుతూ తుమ్మెదలను ఆకర్షిస్తుంటాయి. గట్టి తోలుతో ఉండే నారింజ లోపల పండు భాగం తొనలుగా తొనలుగా ఉంటుంది. వీటిలో కొన్నిట్లో విత్తనాలుంటాయి.

నారింజ పండ్లను ఫ్రిజ్‌లో 12 డిగ్రీల దగ్గర ఉంచడం వల్ల జ్యూస్ తీసుకోవడానికి అణువుగా ఉంటాయి. బొడ్డు నారింజ, వాలెన్సియా, బ్లడ్ నారింజ అని అనేక రకాలుంటాయి.

ప్రేమకు చిహ్నం

- నారింజ చెట్లను ప్రేమకు, పెళ్లికి చిహ్నంగా భావిస్తారు.
- పెళ్లికూతురి తలలో లేదా వారి చేతిలోని పూలగుత్తిలో నారింజ పూలను ఉంచడం కొందరి సంప్రదాయమట. అంతేకాదు అవి పెళ్లి అలంకరణలో ఒక భాగం.
- విక్టోరియా మహారాణికి ఆమె భర్త ఒక బంగారు కిరీటం ఇచ్చాడట. దానికి ఎనామెల్‌తో చేసిన నారింజ పూలను అమర్చాడు. వారికి పిల్లలు పుట్టిన తరువాత దానికి చిన్న చిన్న బంగారు నారింజ పండ్లను కూడా పెట్టించాడు.
- నారింజ తొక్కను ఎండబెట్టి పొడి చేసి పంచదారలో కలిపి తింటారు. దీన్ని క్రిస్మస్ కేకుల తయారీలో కూడా ఉపయోగిస్తారు.
- గదులను తియ్యటి వాసనతో నింపడానికి నారింజ పండ్లను వాడతారు. దాని కోసం నారింజ పండు చుట్టూ లవంగాలను కుచ్చి వాటిని ఎండబెడతారు.
- మర్మలేడ్ అనే నారింజ జామ్‌ను మొదట స్కాట్స్ మహారాణికి ఆమె అనారోగ్యంగా ఉన్నప్పుడు చేశారు.
- ఒక నారింజ పండులో 50 మిల్లీ గ్రాముల సి విటమిన్ ఉంటుంది. అది మనకు ప్రతిరోజూ కావలసిన దానిలో 2/3 వంతు.

✶

100 గ్రాముల నారింజ పండులో

శక్తి	46 కెలోరీలు
కార్బోహైడ్రేట్లు	11.54 గ్రా
గ్లూకోజ్	914 గ్రా
పీచుపదార్థం	2.4 గ్రా
కొవ్వు పదార్థం	0.21 గ్రా
ప్రోటీన్లు	0.70 గ్రా
థయామిన్(బి1)	0.110 మి.గ్రా
రైబోఫ్లేవిన్(బి2)	0.04 మి.గ్రా
నియాసిన్(బి3)	0.40 మి.గ్రా
పాంటోథెనిక్(బి5)	0.25 మి.గ్రా
విటమిన్ బి6	0.051 మి.గ్రా
ఫోలేట్ (బి9)	0.25 మి.గ్రా
విటమిన్ సి	45 మి.గ్రా
కాల్షియం	43 మి.గ్రా
ఐరన్	0.09 మి.గ్రా
మాంగనీస్	10 మి.గ్రా
పొటాషియం	169 మి.గ్రా
జింక్	0.08 మి.గ్రా

వీరివీరి గుమ్మడి పండు వీరి పేరేమి?



నేస్తాలూ...ఈ ఫొటోలో వున్నది ఎవరో తెలుసా! ఏంటి? ఎవరీ చిన్న పాప అని ఆలోచిస్తున్నారా? అయితే ఇక్కడుంది పాప కాదు. ఈ పెద్దమనిషి పెద్దయ్యాక ప్రపంచాన్నే గడగడలాడించాడు. ఎవరో గుర్తొచ్చారా? తెలీకపోతే పుస్తకం తిప్పి చూడండి. ఎవరో తెలిసిపోతుంది.

జవాబు : హిట్లర్

ఏంటది?

హలో... పైనున్న చిత్రంలో ఏం కనిపిస్తుంది? బాగా చూసి చెప్పండి. ఎండిపోయిన కొమ్మల మీద ఒక తోడేలు, మధ్యలో కుందేలు కనిపిస్తుంది కదా! ఇంకా అక్కడ ఏదో వుంది. పుస్తకాన్ని కాస్త దూరంగా పెట్టుకుని చూడండి ఇప్పుడు మీకేం కనిపిస్తుందో చెప్పండి. తెలీకపోతే మా జవాబు చూడండి.

నీటిలో తేలే గుడ్డు

హాయ్! ప్రతి వారం వస్తున్న ప్రయోగాలను మీరు ఫాలో అవుతున్నారు కదా. మరి ఈ వారం దేన్ని గురించి చెప్తామోనని ఆతృతగా ఎదురుచూస్తున్నారా? అవునా! గుడ్డు నీళ్లలో వేస్తే ఏమౌతుంది? య్యస్. మీరన్నట్టు మునిగిపోతుంది. కానీ మేం చెప్పినట్టు మ్యాజిక్ చేసేశారనుకోండి! గుడ్డు నీళ్లలో తేలుతుంది. అదెలా అనుకుంటున్నారు కదా. చదవండి మీకే తెలుస్తుంది.

కావలసిన వస్తువులు

ఒక కోడిగుడ్డు,
నీరు,
ఉప్పు,
పొడవాటి గ్లాసు.



ఏం చెయ్యాలి?

ముందుగా పొడవాటి గ్లాసులో సగం వరకు నీటిని తీసుకోండి. దానిలో ఆరేడు స్పూన్ల ఉప్పును కలపండి. అది నీటిలో బాగా కలిసేట్టు స్పూనుతో తిప్పండి. ఇప్పుడు ఆ నీటిని కదపకుండా నెమ్మదిగా మంచి నీటిని పోయండి. తరువాత నెమ్మదిగా ఆ నీళ్లల్లోకి కోడిగుడ్డును జారవిడవండి. ఏమవుతుందో పరిశీలనగా చూడండి.

ఎలా...

ఉప్పు నీరు మామూలు పంపు నీళ్ల కంటే ఎక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. ఎక్కువ సాంద్రత కలిగి ఉన్న నీటిలో వస్తువులు తేలుతాయి. మనం కోడిగుడ్డును నెమ్మదిగా గ్లాసులోకి వదిలినప్పుడు అది మామూలు నీటిలో మునిగి ఉప్పు నీటిని చేరుతుంది. అవి ఎక్కువ బరువుండడం వల్ల కోడిగుడ్డు అందులో తేలుతుంది.

జూ



పిల్లలూ జంతువులను చూడడానికి మనం జూకే వెళ్లక్కర్లేదని నిరూపిద్దామా? ఎలా అంటారా? మనమే రకరకాల జంతువులను తయారుచేసుకుంటే పోలా! ఇంతకూ జంతువులను ఎలా తయారు చేయాలి అనుకుంటున్నారా? మేం చెప్తాంగా. మీరు వీటిని శ్రద్ధగా చదివితే మీకే తెలుస్తుంది.

ఏమేం కావాలంటే...

గట్టి అట్ట, కత్తెర, గమ్, ఊలు, చిన్న చిన్న పేపరు ముక్కలు.

ఎలా తయారుచేయాలంటే...

ముందుగా గట్టి అట్టను మూడు భాగాలుగా కత్తిరించుకోవాలి. రెండు భాగాలు ఒకే సైజులో ఉండేటట్లు చేసుకోవాలి. మూడోది వాటికంటే కొంచెం పెద్దదిగా చేసుకోవాలి. ఇప్పుడు ఆ పెద్దదాంట్లో నాలుగోవంతు భాగాన్ని కొంచెం కిందికి వంచాలి. ఇది జంతువు తలన్నమాట. ఇప్పుడు వంచిన దానిదగ్గరి నుండి మరో నాలుగోవంతు భాగాన్ని అక్కడి నుంచి కొంచెం పైకి వంచాలి. ఇది దాని మెడ అన్నమాట. తర్వాత సమానంగా చేసుకున్న అట్టముక్కలను మధ్యకి మడిచి ఒక దానిని ఎదర కాళ్లలాగా మెడకు కొంచెం వెనుకగా, ఇంకో దానిని వెనుక కాళ్లలాగా రెండో చివర అతికించాలి. ఇప్పుడు జంతువు ఆకారంలో చేసుకున్న అట్ట చుట్టూ కొంచెం కూడా బయటికి కనిపించకుండా ఊలు చుట్టుకోవాలి. అంతా అయిపోయిన తర్వాత ఆ ఊలు చివరను మళ్లీ పొట్టవరకూ తెచ్చి ముడేసుకోవాలి. తర్వాత చెవులు, తోక ఆకారంలో పేపరును కత్తిరించుకుని దానిపై ఊలుముక్కలను అంటించాలి. ఇప్పుడు వాటిని మనం చేసుకున్న జంతువుకు అంటించాలి. ఇలా సింహం, గుర్రం వంటి జంతువుల కోసం ఊలుతోనే జూలు అంటించుకోవచ్చు. పేపరుతో కళ్లు చేసుకుని అంటించుకోవాలి. ఇక జంతువు తయారైపోయినట్టే. ఇలా మనకు ఇష్టమైన జంతువులను తయారుచేసుకుని ఒక జంతు ప్రపంచాన్నే సృష్టించుకోవచ్చు కదూ! మరి ఆలస్యమెందుకు మొదలు పెట్టండి!

టెలిఫోన్‌ని తెలుగులో ఏమంటాం?

హాయ్! ఈ రోజుల్లో ఎక్కడ చూసినా ఇంగ్లీషు మీడియం స్కూళ్లే. దాంతో చాలావరకు ఇంగ్లీషు పదాలు తెలుగులోకి వచ్చి చేరాయి. తమకు తెలియకుండానే ఇంగ్లీషు పదాలను ఉపయోగిస్తున్నారు. కొన్ని తెలిసీ, మరి కొన్ని తెలియకా అలా అలవాటుపడిపోయారు. అందుకే ఇప్పుడు మీకొక ఇంగ్లీషు పదం చెప్తాం. దాన్ని తెలుగులో ఏమంటారో మీరు చెప్పాలి మరి. సరేనా. అదేంటంటే.. (telephone) టెలిఫోన్. ఆలోచించండి. మీకంతగా తెలియకపోతే పుస్తకాన్ని తిప్పి చూడండి. జవాబు కనిపిస్తుంది.

ఇద్దరు మిత్రులు

హేమంత్, సుమంత్ మంచి స్నేహితులు. సెలవులకు ఓసారి అడవి అంతా తిరిగి చూడాలని బయలుదేరారు. మధ్యలో తినడానికి చిరుతిళ్లు కూడా సర్దుకున్నారు. అలా అలా అంతా తిరుగుతూ చూస్తుండగానే సాయంత్రం అయిపోయింది. చల్లగా వుండేసరికి ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు. ఇంతలో ఎలుగుబంటి అరుపు వినిపించింది. ఇద్దరూ భయపడిపోయారు. ఎటువైపునుంచి ఆ అరుపు వస్తుందో తెల్సుకుందామని చెవులు రిక్కించి వినసాగారు. ఎలుగు కాళ్ల కింద పుల్లలు విరుగుతున్న శబ్దాలు విని అది వస్తున్న దిక్కుని గుర్తించారు. ఇద్దరిలో హేమంత్ కొద్దిగా ముందున్నాడు. వాడు వెంటనే ఆ పక్కనే వున్న చెట్టు కొమ్మ పట్టుకొని పైకి పాకేశాడు. ఎంతసేపటికి తనను తను కాపాడుకోవడం ఎలాగన్నదే ఆలోచించాడుకానీ స్నేహితుడి గురించి ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. వెనక వున్న సుమంత్‌కు చెట్టు ఎక్కే సమయం లేకపోయింది. అతని వెనకే ఎలుగుబంటి వచ్చేస్తోంది. ఏం చేయాలో పాలుపోలేదు. తనను తాను కాపాడుకోవాల్సిన పరిస్థితి. వెంటనే నేల మీద పడుకుండిపోయాడు. ఊపిరి బిగబట్టి అలా కళ్లు మూసుకుని వున్నాడు. అతని దగ్గరకొచ్చిన ఎలుగు వాసన చూడడం మొదలెట్టింది. అతని చెవి దగ్గర ముక్కు వుంచి మరీ వాసన చూసింది. దాంతో భయపడిపోయిన సుమంత్ ఒళ్లంతా చల్లబడిపోయింది. కదలక మెదలక పడివున్న సుమంత్ చనిపోయాడనుకొని ఎలుగు తన దారిన తను వెళ్లిపోయింది. ఎలుగులు చచ్చినమాంసం ముట్టవు. అదే సుమంత్ ప్రాణం కాపాడింది. తర్వాత చెట్టుపైనున్న హేమంత్ మెల్లిగా చెట్టు దిగి వచ్చి పెద్దగా నవ్వుతూ...

"ఊ...ఎలుగుబంటి నీ చెవిలో ఏం చెప్పిందిరా?" అనడిగాడు ఎగతాళిగా.

దానికి సుమంత్ "ఆపద సమయంలో తన దారి తను చూసుకునే మిత్రుడికి దూరంగా వుండు" అని చెప్పిందంటూ... ఇంటి దారి పట్టాడు.

చరిత్ర విద్యార్థులకు ప్రయోజనకారి



"గోన గన్నారెడ్డి"
కాకతీయ చారిత్రాత్మక నవల
రచన : అడివి బాపిరాజు
పేజీలు : 260, వెల : 125/-
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, విజ్ఞాన భవన్, అబిడ్స్,
హైదరాబాద్. ఫోన్ : 24744580.

కొండగడప జాగీర్దారు రాజా అక్కినేనిపల్లి జానకి రామారావు గారికి ఈ నవలను కవి అంకితం చేశారు. చిత్రకారుడిగా, నవలా కారునిగా అడవి బాపిరాజు తెలుగు పాఠకులకు చిరప్రసిద్ధులు. కాకతీయ గణపతిదేవుని కుమార్తె రుద్రమదేవి. కాకతీయ సామ్రాజ్యాన్ని ఏలిన రుద్రమ దేవికి దక్షిణ హస్తంగా మహా మాండలిక ప్రభువు, మహాసేనాపతి గోనగన్నారెడ్డి. ఈయన వర్ధమానపురం (నేటి వడ్డమాని) రాజధానిగా పశ్చిమాంధ్ర భూమి ఏలుతూ వుండేవాడు. గన్నారెడ్డి కుమారుడే బుద్ధారెడ్డి. ఈయనే 'రంగనాథ' రామాయణం రాసి (ద్విపద కావ్యం) ప్రఖ్యాతి నొందాడు. గన్నారెడ్డి తండ్రి బుద్ధారెడ్డి పేరు ఆయన తండ్రి బుద్ధదేవుని యందున్న భక్తిచే పెట్టుకున్నదే(ట)! రాముని భక్తిచే లకుమయ్య అని రెండవ కుమారునికి పేరు పెట్టుకున్నారు. ఆ కాలంలో కాకతీయ సార్వభౌమపరిపాలితమైన దేశాలన్నీ వీర శైవభక్తితో నిండివున్నాయి. గురు'మల్లికార్జున పండితారాధ్యులు' ఋగ్వేద నియోగి బ్రాహ్మణుడు, వీర శైవాచార్యుడైనాడు. కాకతీయ సామ్రాజ్య ప్రారంభ కాలంలో శ్రీరామానుజాచార్యుడు వైష్ణవి, విశిష్టాద్వైతవాదం తీసుకుని శ్రీ భాష్యం రచించి లోకం అంతా ప్రచారం చేశాడు. ఓరుగల్లులో కేశవదేవాలయాలు రుద్రదేవుడు ప్రతిష్ఠించాడు. గోన బుద్ధారెడ్డి పెద్ద కుమారునికి కన్నయ్య అని, విఠలయ్య అని రెండవ కుమారునికి పేర్లు పెట్టుకున్నాడు. శ్రీ గన్నారెడ్డి కందుకూరు ప్రభువైన కేశినాయకుని మహాయుద్ధంలో కూల్చి అఖండ విజయం సాధించాడు.

బాబయ్య గారూ! స్త్రీలు/రాజ్యాలు/మనుషుల మనసులను పాడు చేస్తవి. విధి దుర్విపాకం అటువంటిది. మీరు ఆజ్ఞ ఇస్తే పాలిస్తాను. అంటూ నాటి జీవిత సత్యాన్ని, ధర్మాల్ని, రాజుల సామంత రాజుల చరిత్రలు... మతాలు... ప్రాభవ వైభవాలు... యుద్ధ వ్యూహాలు, ప్రణయ వ్యూహాల రచన.... కొన్ని చోట్ల నాటకీకరణతో ఈ నవల, ముఖ్యంగా బాలబాలికల్ని, పిల్లల్ని బాగా ఆకట్టుకుంటుంది. చరిత్రను, నాటి ఆంధ్ర సామ్రాజ్య వైభవాలు.. కాకతీయ, ఓరుగల్లు, సామ్రాజ్యాల వైభవ అధ్యయనం చరిత్ర విద్యార్థులకు చక్కటి ప్రయోజనకారి ఈ గ్రంథం. రాజ్యభక్తే దేశభక్తిగా సాగింది.

- తంగిరాల చక్రవర్తి

కాలాంత వేళ

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి పాక్షిక ఆర్థిక తోడ్పాటుతో ప్రచురించిన ఈ కవితా సంపుటిలో 49 కవితలున్నాయి. తొలి కవిత "కాలాంత వేళ" కవిత దీర్ఘకవితా లక్షణాలు కలిగి ఉంది. వర్తమానం, భూత కాలం, విషమించే కాలం, అంతర కాలం, కాలాంత కాలం అనే భాగాలుగా ఉంది.

"కాల నాళికలో తల దాచుకోకపోతే/ డాలరు పాము/ పడగ నీడలో/ కప్ప బతుకు/ కాక తప్పదు/ మతగ్రంథాలు తెలిసిన/ కాంత వేళ(పేజీ. 11).

"పొద్దు పొడిచిన పల్లెలో" అనే కవితలో కవి చివరి వాక్యాలు మనల్ని వెన్నంటి వెంటాడతాయి. ఆలోచింపజేస్తాయి (పేజీ.19).

"ఒక్క వడ్ల గింజకు/ నమ్మకంగా పది కంకులు ఇచ్చే/ ఈ మట్టిని కాక/ ఎప్పుడు చేతులెత్తేస్తుందో తెలియని/ ఆ కంప్యూటర్ విద్యని విశ్వసించడం/ పొదుగును కోసి/ ఆవును ఎద్దును చేయడం కాదా అని/ హెచ్చరిస్తున్న ఈ మట్టి మనిషిని/ నోరు తెరిచి చూస్తున్నాను నేను (పేజీ.19).

అలాగే "తల్లి వేరు" (పేజీ.31) అనే కవితలో కవి అక్షరంతో బలమైన అభివ్యక్తి చక్కటి వస్తు వైవిధ్యంలో రాశారు.

ప్రపంచీకరణ వశీకరణమే/ ఇప్పుడు పల్లె అంటే/ జాతీయరహదారిపై "డాబా"/ ఔత్సాహిక చిత్రకారుడు/ గురిసరి చూసుకునే/ పెయింటింగ్‌లో మాత్రమే/ చూడాల్సిందే "గ్రామసీమ దృశ్యం!".

అలాగే "స్మృతిగీతం" కవితలో (పేజీ.74) కవి ఇలా అంటారు.

"అల్లాహ్ ఉనికి సాక్షిగా/ మహేశ్వరుని భ్రుకుటి ఆనగా/ హిందు ముస్లిమ్‌లు ఏకమై/ సంగ్రామించిన ఆ నేపథ్యం/ గంగానది నుండి కావేరి వరకు/ అలలు అలలై మత సామరస్యం/ లహరిస్తోంది ఎల్లప్పుడు/ మీరు ఇప్పించిన/ స్వేచ్ఛకు సాక్షిగా/ దేశభక్తి/ మతసామరస్యం/ మా ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా చేశాం! (పేజీ.76).

కవి: శశిశ్రీ
పేజీలు: 110,
వెల: 50/-
ప్రతులకు: శశిశ్రీ
1-778(2ఎ), జర్నలిస్టు కాలనీ,
ద్వారకా నగర్, కడప. 516004.
సెల్: 9347410689



ఇలా ఎన్నో అర్థవంతమైన లౌకిక విలువలు... దేశభక్తి పూరితమైన వాక్యాలతో కూడిన కవితలు పాఠకుల్ని అలరిస్తాయి.

- టి.సి

రైతు - నలుగురు దొంగలు



అనుసృజన - చూటీ

జరిగినకథ:

జనాలను మోసం చేసి డబ్బు దండుకుంటుంటారు నలుగురు దొంగలు. వారికి బుద్ధి చెప్పాలనుకుంటాడు ఓ రైతు. అందుకోసం ఓ నాటకం ఆడతాడు. అందులో భాగంగా దొంగలతో ఒక ఒప్పందం కుదుర్చుకుంటాడతను. ఆ ప్రకారం వారి చెల్లెల్ని కూడా పెళ్లాడతాడు. చుట్టపుచూపుగా చెల్లెలింటికెళ్లిన వారికి ఒక తమాషా కుందేలు కనిపిస్తుంది. రైతు దగ్గర నుంచి దాన్ని సొంతం చేసుకుంటారు. అది కూడా అన్నిటి మాదిరిగానే మామూలు కుందేలని తెలుస్తుంది. రైతు మీద ప్రతీకారం తీర్చుకుందామని వెళ్లిన దొంగలను రైతు మళ్లీ మోసగిస్తాడు. చనిపోయినవారిని బతికించగల మంత్రదండం అని చెప్పి చిన్న కర్రపుల్లను వారికి మంచి ఖరీదుకు అమ్ముతాడు. ఆ తర్వాత....

నలుగురు దొంగలు మంత్రదండం తీసుకొని వారి ఇంటికి వెళ్తారు. మంత్రదండంతో అతని చుట్టూ మూడుసార్లు తిప్పి

"సూంగ్ బతూంగ్, సూంగ్ బతూంగ్" అంటారు.

కానీ ఎక్కడైనా చనిపోయిన మనిషి తిరిగి లేస్తాడా? లేవడు. వారు అలా మంత్రదండంతో ఎన్నిసార్లు చేసినా అతను బతకడు.

దాంతో ఇరుగుపొరుగుకు బాగా కోపం వస్తుంది. అంతా కలిసి నలుగురు దొంగలను ఇష్టమొచ్చినట్టు కొట్టి 'మనిషి చచ్చి మేం ఏడుస్తుంటే...మీరు డబ్బు దండుకోడానికి వచ్చారా? ఇంత విచారంలో వున్న మమ్మల్ని మోసం చేయకుండా వదలరా! ఛీ మిమ్మల్ని మీరు చూసుకొని సిగ్గుపడాలి" అంటారు.

పైగా దొంగలకిచ్చిన రెండు వేల రూపాయలను తిరిగి తీసేసుకుంటారు. అంటే రైతు మళ్లీ దొంగలను వెధవాయిలను చేశాడన్నమాట. అందుకే ఈసారి రైతుకు గట్టిగా బుద్ధి చెప్పాలనుకుంటారు.

అక్కడ మంత్రదండం ప్రయోగం విఫలం కాగానే వారంతా కోపంగా తన దగ్గరకొస్తారని రైతు ఊహించాడు. అందుకే వీరికోసం మరో ఉపాయం ఆలోచించి సిద్ధంగా వుంటాడు. తమ ఇంటి ముందున్న చెట్టుకి వెండి నాణేలు అతికిస్తాడు.

వారు ఇంటికి సమీపంలోకి రాగానే చెట్టును ఊపడం మొదలెడతాడు. చెట్టు కదిలి దానికి అతికించిన నాణేలు రాలి కింద పడుతుంటాయి.

"ఏం చేస్తున్నావు?" అనడుగుతారు దొంగలు.

"చూడ్డంలా? నేను చెట్టును ఊపుతున్నాను. నాణేలు రాలుతున్నాయి. ఇది చాలా మంచి చెట్టు. నాకు ఏదైనా అవసరం వచ్చినప్పడు, ఈ చెట్టును ఊపుతాను. అది నాణేలను రాల్చుతుంది" అంటాడు.

దాంతో దొంగలు మంత్రదండం సంగతి మర్చిపోతారు. ఇంక చెట్టు గురించే ఆలోచన.

ఈలోపే రైతు కలగచేసుకొని "మీకు కావాలంటే, చెట్టు ఊపి కొన్ని నాణేలు తీసుకోవచ్చు" అంటాడు.

దొంగలు కూడా చెట్టును ఊపి కాసిని నాణేలు తీసుకుంటారు. అందుకు దొంగలు చాలా సంతోషిస్తారు. ఇక ఆ చెట్టును సొంతం చేసుకోవాలనుకుంటారు. దాన్ని ఐదు వేల రూపాయలకు అమ్మితే తీసుకెళతామంటారు. అందుకు రైతు

"మీరు చెట్టును తీసుకెళ్లొచ్చు. అయితే చాలా జాగ్రత్తగా వుండాలి. చెట్టును ఎప్పడూ వంచకండి. ఒకవేళ మీరు వంచారో చెట్టు డబ్బు ఇవ్వడం మానేస్తుంది" అంటాడు.

ఎలాగోలా దొంగలు చెట్టును నిలబెట్టే ఇంటికి తీసుకెళతారు వంచకుండా. అయితే చెట్టును అలా నిలబెట్టే ఇంట్లోకి తీసుకెళ్లడం మాత్రం కుదరదు. దాంతో ఇంటి ప్రహరీ గోడను పగలకొట్టేస్తారు. చెట్టుని లోపలకు తీసుకెళ్లి పాతిపెడతారు. ఇంక చెట్టు ఎప్పడు కావాలంటే అప్పడు డబ్బు ఇస్తుందనుకుని ఎంతగానో సంతోషిస్తారు.

కొద్దిరోజుల తర్వాత చెట్టు నుంచి కొంత డబ్బు తీసుకోవాలనుకుంటారు.

చెట్టుని చాలాసేపు ఊపుతారు. ఒక్కటంటే ఒక్క రూపాయి రాలుతుంది. అప్పడు రైతు తమను మళ్లీ మోసగించాడని వారికి జ్ఞానోదయమౌతుంది. దారి పొడుగునా ఏడుస్తూ రైతు దగ్గరకు వెళతారు.

అప్పడు రైతు వారితో "మీరు నలుగురూ ఎంతో మందిని మోసం చేశారు. అందుకే మీకు ఒక గుణపాఠం చెప్పాలనుకున్నాను. ఇక ఎవరినీ మోసం చేయమని వాగ్దానం చేస్తే, మీకు ఇక ముందెన్నడూ సమస్య సృష్టించను" అంటాడు

ఇక తప్పదుగా. గ్రామస్తులందరి ముందు క్షమాపణలు చెప్పకుని ఇక ఎవరినీ మోసం చేయమని చెప్తారు.

దొంగల పీడ వదిలినందుకు, అంత తెలివిగా వారికి బుద్ధిచెప్పినందుకు గ్రామస్తులంతా రైతుకు బోలెడన్ని బహుమతులు ఇస్తారు.

అలా గ్రామస్తులంతా తిరిగి ప్రశాంతంగా, సంతోషంగా జీవించనారంభిస్తారు.

(అయిపోయింది)





వైకల్యం ఓడిపోయింది



కొందరికి వైకల్యం ఆటంకమే కాదు. అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి చూపిస్తారు. అయినా మనసులో దృఢనిశ్చయం ఉండాలేగానీ ఏ వైకల్యాలూ అడ్డుకావు కదా. అందుకు నిలువెత్తు నిదర్శనం ఈ చిన్నారి. ఇంతకీ ఆ బాలుడెవరు? ఏం చేశాడు? అనుకుంటున్నారు కదా. ఆ పిడుగు పేరు కాడీ మెకస్‌లాండ్. ఈత కొలనులో దిగాడంటే చేప పిల్లే. కరాటే దుస్తులు వేసుకున్నాడూ అంటే ప్రత్యర్థికి పరాజయం బహూకరించాల్సిందే. ఇవేనా! సాకర్, గోల్ఫ్, హాకీ... ఇలా ప్రతి ఆటలోనూ మొదటి స్థానం ఆ పిడుగుదే. రెండు కృత్రిమ కాళ్లతో ఇదెలా సాధ్యమనిపిస్తుంది చూసేవారికి. 15 నెలల పసికందుగా వున్నప్పుడు వచ్చిన అరుదైన జబ్బు వాడి రెండు కాళ్లనూ బలితీసుకుంది. అయితేనేం ఆ తర్వాత కొద్ది నెలలకు అమర్చిన కృత్రిమ కాళ్లతో నెమ్మదిగా నడవడం మొదలుపెట్టాడు. అప్పటి నుండి మెకస్ అందరు పిల్లల్లానే అన్ని ఆటలూ నేర్చేసుకున్నాడు. నేర్చుకోవడమే కాదు! అన్నిటిలోనూ తానే ఫస్టు ప్రైజు కొట్టేస్తున్నాడు. అసాధ్యుడేనంటారా!